VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి, నల్గొండ : శనివారం 01.08.2026
సంపుటి : 09 సంచిక : 53 , పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com


ఆగస్ట్ 2 వ తేదీన జరిగే సికింద్రబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ లను ఆహ్వానించిన ఆలయ ఈవో, అర్చకులు
హైదరాబాద్ వెలుతురు జూలై 31:

# టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలి: సీఎం రేవంత్



- పాస్‌పోర్టు నుంచి విదేశీ ఉద్యోగాల వరకు టామ్‌కామ్ బాధ్యత తీసుకోవాలి
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్, విదేశీ భాషల ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఏటీసీల్లో ఈవీ–డ్రోన్ కోర్సులు

**హైదరాబాద్, వెలుతురు, జూలై 31:**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్)ను మరింత బలోపేతం చేసి విదేశాల్లో ఉద్యోగాలు కోరుకునే యువతకు సమగ్ర సేవలు అందించే సంస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాస్‌పోర్టు పొందడం నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించే వరకు మొత్తం ప్రక్రియలో టామ్‌కామ్ కీలక పాత్ర పోషించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన 'శక్తి' కార్యక్రమాల సమీక్ష సమావేశంలో సీఎం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలని చెప్పారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అలాగే విదేశీ ఉద్యోగాలకు అవసరమైన భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విదేశీ భాషల విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించేలా పరిశ్రమలతో సమన్వయం చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీలు) భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన ప్రత్యేక కోర్సులు ప్రారంభించాలని ఆదేశించారు.రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇవ్వాలని కూడా సీఎం అధికారులను ఆదేశించారు. సమావేశంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈకార్ రేసు కేసు విచారణ ఆగస్టు 25కు వాయిదా

- నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరైన కేటీఆర్, ఇతర నిందితులు
- తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేసిన కోర్టు
- కేటీఆర్‌కు మద్దతుగా పెద్దఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు
- కోర్టు పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం
- రూ.55 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఏసీబీ ఆరోపణ

**హైదరాబాద్, వెలుతురు, జూలై 31:**



ఫార్ములా ఈ–కార్ రేసు కేసులో తదుపరి విచారణను నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆగస్టు 25కు వాయిదా వేసింది. ఈ కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు ఏ2గా ఉన్న మాజీ హెచ్ఎండీఏ కమిషనర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు.

▶ మిగతా 2లో

# పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత!

- యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- తీరని విషాదంలో బీఆర్ఎస్ వర్గాలు
- ఈ నెల 26న హనుమకొండలో గుండెపోటు
- తొలి చికిత్స కోసం రోహిణి ఆస్పత్రికి తరలింపు
- 9 సార్లు సీపీఆర్ చేసిన వైద్యులు
- అక్కడి నుంచి సికింద్రాబాద్ యశోదకు తరలింపు
- అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో ప్రత్యేక చికిత్స


2

- సహా పలువురు ప్రముఖుల పరామర్శ
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నేతలు
- బ్రెయిన్ ఎంఆర్ఐలో ఆక్సిజన్ లోపం గుర్తింపు

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


2

- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు తప్పవు
- ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటీసులు
- పురోగతి లేని కంపెనీలను తొలగించ డానికైనా ప్రభుత్వం సిద్ధం
- 85 వేల ఎకరాల లక్ష్యంలో ఇప్పటి వరకు కేవలం 17,090 ఎకరాలే..
- కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి
- రైతులు ముందుకొస్తుంటే కంపెనీలు వెనుకబడటం ఆమోదయోగ్యం కాదు

# తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్‌ను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలి

- ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు అధ్యక్షతన ట్రస్ట్ సమావేశం
- చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్ష
- ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని నిర్ణయం
- అత్యవసర వైద్య సహాయం అందేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశం


2

# "కాంగ్రెస్ కట్టిన వరద కాలువల ద్వారానే ఎల్లంపల్లికి జలకళ...

- బీఆర్ఎస్ అబద్ధాలన్నీ కొట్టుకుపోయాయి"
- కరువును కోరుకోవడం ప్రతిపక్ష ధోరణి కాదు... రైతు సంతోషాన్ని చూసి బాధపడటం దురదృష్టకరం
- శ్రీపాద ఎల్లంపల్లి నిండిపోవడం



4

కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# అమెరికాలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'మీట్ అండ్ గ్రీట్'

- అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ATA) కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్న మంత్రి జూపల్లి కృష్ణారావు


2

**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**

అమెరికాలోని బాల్టిమోర్‌లో నిర్వహించనున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు & ప్రోహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు.అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ATA) కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆగస్టు 1న మధ్యాహ్నం 3 గంటల నుంచి బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను బదిలీ చేయండి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను బదిలీ చేయండి
- శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కేసులో హైకోర్టు కీలక ఉత్తర్వులు
- కోర్టు ఆదేశాలను ఉల్లంఘిం


2

- చారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- కొత్త అధికారిని నియమించాలని సీఎస్‌కు సూచన

# ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పొడిగింపు

- నవంబర్ 30 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం



2

- 25 శాతం రాయితీ కొనసాగింపు
- స్పందన లేకపోవడంతో మరోసారి

ప్రభుత్వం నిర్ణయం

- 25.70 లక్షల దరఖాస్తుల్లో ఇంకా భారీగా పెండింగ్

# మాసబ్‌ట్యాంక్‌లోని ఫిష్ క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

- నాణ్యమైన చేపల ఆహారాన్ని ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం – మంత్రి
- రాష్ట్ర మత్స్యశాఖ ప్రధాన కార్యాలయాన్ని


4

తొలిసారిగా సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

# ఫార్ములా ఈకార్ రేసు కేసు...

**(మొదటి పేజీ తరువాయి)**

కేటీఆర్‌కు మద్దతుగా మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నాంపల్లి కోర్టుకు చేరుకున్నారు. దీంతో కోర్టు పరిసర ప్రాంతాల్లో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. భద్రతా ఏర్పాట్లను పోలీసులు కట్టుదిట్టం చేశారు.ఈ కేసులో ఫార్ములా ఈ–రేస్ నిర్వహణ, ట్రాక్ నిర్మాణం, ఇతర ఏర్పాట్ల పేరిట హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ.55 కోట్లకు పైగా ఖర్చు చేశారని ఏసీబీ ఆరోపిస్తోంది. అధికారిక రికార్డులు లేకుండానే వ్యయాలు జరిపి ఆడిట్ ప్రక్రియను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొంది.అలాగే మూడు సీజన్లకు సంబంధించిన ఖర్చులను ఒకే రేసుకు సంబంధించిన వ్యయంగా చూపించి, కేబినెట్ ఆమోదం అవసరం లేకుండా వ్యవహరించారని ఏసీబీ అభియోగాలు మోపింది. ఆర్‌బీఐ నిబంధనలు, పన్ను విధానాలను ఉల్లంఘిస్తూ విదేశీ సంస్థలకు నిధులు బదిలీ చేశారని, దీనివల్ల ప్రభుత్వంపై పన్నుల రూపంలో రూ.8.06 కోట్ల అదనపు భారం పడిందని ఆరోపించింది.కేటీఆర్, అర్విందీ కుమార్‌లపై ప్రాసిక్యూషన్‌కు అవసరమైన ప్రభుత్వ అనుమతులు లభించిన అనంతరం ఏసీబీ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# అమెరికాలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'మీట్ అండ్ గ్రీట్'

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రవాస భారతీయులతో మమేకమై, వారితో సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ గ్లోబల్ ఛైర్మన్ శామ్ పిట్రోడా, మంత్రి జూపల్లి కృష్ణారావు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ముఖ్యంగా పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమాలను మంత్రి జూపల్లి వివరించనున్నారు. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి సౌందర్యం, పర్యాటక ప్రదేశాలకు అంతర్జాతీయంగా మరింత గుర్తింపు తీసుకురావడంలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని ఆయన కోరనున్నారు.తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యాన్ని మరింత పెంచడంతో పాటు రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక రంగానికి అంతర్జాతీయంగా విస్తృత ప్రచారం కల్పించేందుకు ఈ వేదికను వినియోగించుకోనున్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పొడిగింపు

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

హైడ్రా (HYDRAA), శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన లోతుకుంట భూముల వివాదంలో తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేసి, ఆయన స్థానంలో మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు సూచించింది.హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది స్పష్టంగా తేలిందని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వివాదాస్పద భూమిలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం న్యాయస్థానం ఆదేశాలకు విరుద్ధమని స్పష్టం





చేసింది. న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు అమల్లో ఉన్న సమయంలో అలాంటి చర్యలు చేపట్టడం చట్టపరంగా సమర్థనీయం కాదని వ్యాఖ్యానించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు టాటా మోహన్‌రావు కేసులో ఇచ్చిన తీర్పును హైకోర్టు ప్రస్తావించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తుల ఇష్టారాజ్యం కాకుండా చట్టపాలనే పరమాధికారంగా ఉండాలని పేర్కొంది. ప్రభుత్వ అధికారులు న్యాయస్థానాల ఆదేశాలను తప్పనిసరిగా గౌరవించి అమలు చేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేసింది."వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే అది ప్రజాస్వామ్యానికి మరణశాసనంగా మారుతుంది. చట్టపాలనే కొనసాగాలి"అని హైకోర్టు తన ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించే చర్యలను ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తూ, హైడ్రా కమిషనర్‌ను బదిలీ చేసే ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను బదిలీ చేయండి

- **శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కేసులో హైకోర్టు కీలక ఉత్తర్వులు**
- **కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారంటూ తీవ్ర వ్యాఖ్యలు**
- **కొత్త అధికారిని నియమించాలని సీఎస్‌కు సూచన**

**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**



హైడ్రా (HYDRAA), శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన లోతుకుంట భూముల వివాదంలో తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేసి, ఆయన స్థానంలో మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు సూచించింది.హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది స్పష్టంగా తేలిందని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వివాదాస్పద భూమిలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం న్యాయస్థానం ఆదేశాలకు విరుద్ధమని స్పష్టం చేసింది. న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు అమల్లో ఉన్న సమయంలో అలాంటి చర్యలు చేపట్టడం చట్టపరంగా సమర్థనీయం కాదని వ్యాఖ్యానించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు టాటా మోహన్‌రావు కేసులో ఇచ్చిన తీర్పును హైకోర్టు ప్రస్తావించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తుల ఇష్టారాజ్యం కాకుండా చట్టపాలనే పరమాధికారంగా ఉండాలని పేర్కొంది. ప్రభుత్వ అధికారులు న్యాయస్థానాల ఆదేశాలను తప్పనిసరిగా గౌరవించి అమలు చేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేసింది."వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే అది ప్రజాస్వామ్యానికి మరణశాసనంగా మారుతుంది. చట్టపాలనే కొనసాగాలి" అని హైకోర్టు తన ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించే చర్యలను ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తూ, హైడ్రా కమిషనర్‌ను బదిలీ చేసే ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత!

- **అర్ధరాత్రి 12.51 గంటలకు తుదిశ్వాస విడిచిన సుదర్శన్ రెడ్డి**
- **జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన రాజకీయ ప్రస్థానం**
- **తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర**

**హైదరాబాద్, వెలుతురు, జూలై 31:**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి (52) గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమించడంతో తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి 12.51 గంటల సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మరణించినట్లు యశోద ఆస్పత్రి వైద్యులు అధికారికంగా వెల్లడించారు. ఆయన అకాల మరణంతో కుటుంబ సభ్యుల్లో, ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర శోకఛాయలు అలుముకున్నాయి. ఆయన భౌతికకాయానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ నెల 26వ తేదీన హనుమకొండలోని తన నివాసంలో ఉన్న సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటు రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే వరంగల్‌లోని రోహిణి ఆస్పత్రికి తరలించారు. అక్కడి అత్యవసర వైద్యుల బృందం ఆయన ప్రాణాలను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించింది. గుండె స్పందన పూర్తిగా ఆగిపోవడంతో వైద్యులు వెంటవెంటనే తొమ్మిది సార్లు సీపీఆర్ (CPR) నిర్వహించారు. ఎంతో శ్రమించిన తర్వాత ఆయన గుండెలో స్వల్పంగా స్పందన రావడంతో వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుకు గురయ్యారన్న వార్త తెలియగానే బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, సీనియర్ నేత హరీష్ రావులు వెంటనే వరంగల్ రోహిణి ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. మెరుగైన అడ్వాన్స్‌డ్ వైద్య సహాయం కోసం ఆయనను వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానల్ ద్వారా, సకల సదుపాయాలు ఉన్న అంబులెన్స్‌లో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.యశోద ఆస్పత్రిలోని అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డిని ఉంచి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అత్యవసర చికిత్స అందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొండంత ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రార్థనలు చేశారు.అయితే, యశోద ఆస్పత్రి వైద్యులు ఎంత శ్రమించినప్పటికీ ఆయన ప్రాణాలను కాపాడలేకపోయారు. గుండెపోటు వచ్చిన ప్రారంభ సమయంలోనే చాలా సేపు మెదడుకు రక్తం సరఫరా కాక స్పృహ కోల్పోవడం వల్ల ఆయన నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని వైద్యులు తెలిపారు. ఈసీజీ, బ్రెయిన్ ఎంఆర్ఐ, టీసీడీ పరీక్షల్లో మెదడుకు ఆక్సిజన్ అందకపోవడం వల్ల జరిగిన తీవ్ర నష్టానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయని పేర్కొన్నారు. <

పరిస్థితి క్షీణించడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత 12.51 గంటలకు ఆయన గుండె ఆగిపోయింది.1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం 2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ప్రారంభించిన సమయంలో ఆ పార్టీలో చేరారు. కేసీఆర్‌కు అత్యంత నమ్మకమైన, విశ్వసనీయమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అదే ఏడాది దుగ్గొండి నుంచి జెడ్పీటీసీ సభ్యుడిగా భారీ మెజారిటీతో గెలిచి తన సత్తా చాటారు. 2004లో బీఆర్ఎస్ జిల్లా పార్టీ కన్వీనర్‌గా, 2005లో రాష్ట్ర పార్టీ కన్వీనర్‌గా నియమితులై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత చురుగ్గా పాల్గొన్నారు. సుమారు ఎనిమిదేళ్లకు పైగా వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ తొలి ప్రభుత్వ హయాంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా కీలక బాధ్యతలు లభించాయి.

ఆ పదవిలో ఆయన సరుకుల పంపిణీ వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చారు. 2014 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ, ఆ తర్వాత 2018 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమించారు.గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి నర్సంపేట బరిలో నిలిచినప్పటికీ ఆయన విజయం సాధించలేకపోయారు. ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై పోరాటాలు సాగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి, నర్సంపేట ప్రజలకు తీరని లోటని పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- **మొక్కల కొరతకు అవకాశం ఇవ్వొద్దు.. అవసరమైతే ఇతర కంపెనీల నుంచి కొనుగోలు చేయాలి**

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ శ్రీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు.శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ శ్రీ కె. సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలలో మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడంపై అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

### పలుమార్లు నోటీసులు ఇచ్చినా తీరు మారని కంపెనీలు

పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడు సార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోద్రెజ్ కంపెనీకి రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.అలాగే విశ్వతేజ్ కంపెనీకి ఐదు సార్లు, కేన్ బయో కంపెనీకి ఆరు సార్లు, పతంజలి కంపెనీకి ఆరు సార్లు, మాట్రిక్స్ కంపెనీకి ఐదు సార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పనితీరు లేకుంటే జిల్లాల పరిధి తగ్గింపు

పతంజలి, లోహియా, కేన్ బయో, మాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ, కంపెనీలు ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.లక్ష్య సాధనలో వెనుకబడిన ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని,

అలాగే మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచనకు ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### మొక్కల కొరత ఉండకూడదు

సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.రైతు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మొక్కల లభ్యత పేరుతో ఒక్క రైతు కూడా వేచి చూడాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.

### రైతులకు క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందించాలి

కంపెనీల ఫీల్డ్ సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని కంపెనీల ప్రతినిధులకు సూచించారు.

### ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం వేగవంతం చేయాలి

యూనిట్ల ఏర్పాటులో జాప్యం కూడా ప్రభుత్వం సహించదని, ఇప్పటికే కావాల్సింత సమయం కంపెనీలకు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

యూనిట్లు త్వరగా అందుబాటులోకి వస్తే రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు పంటకు సకాలంలో ప్రాసెసింగ్ సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, రైతులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.

# తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్‌ను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలి

**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ (Telangana Employees Health Care Trust) కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ ఫండ్ ను సద్వినియోగం చేసుకునేలా కమిటీ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ట్రస్ట్ సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు, ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, చికిత్స ప్యాకేజీ రేట్లు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం అమలులో ఉన్న చికిత్స ప్యాకేజీ రేట్లను సమగ్రంగా పరిశీలించి, ఉద్యోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా పథకాన్ని నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు.ట్రస్ట్ కార్యకలాపాల నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు అవసరమైన సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కమిటీలు ప్యాకేజీ రేట్లు, ఆసుపత్రుల ఎంపిక, సేవల నాణ్యత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను క్రమం తప్పకుండా సమీక్షించి ట్రస్ట్‌కు సూచనలు అందజేయాలి. అత్యవసర



పరిస్థితుల్లో చికిత్స అవసరమైన ఉద్యోగులు, పెన్షనర్లకు ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ వైద్య సహాయం అందేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం 24 గంటల సహాయ వ్యవస్థ, వేగవంతమైన అనుమతి ప్రక్రియ, సంబంధిత ఆసుపత్రులతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఉద్యోగులు ఆరోగ్య పథకం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు పొందేలా ట్రస్ట్ పారదర్శకంగా, సమర్థవంతంగా పని చేయాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, శిఖా గోయల్,హెల్త్ కేర్ ట్రస్ట్ సిఇఒ జెండగే హనుమంత్ కొండిబా, కార్యదర్శులు శ్రుతి ఓజా, దివ్య, సిక్తా పట్నాయక్, టి.ఎన్.జీ.ఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీ.జీ.ఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస రెడ్డి, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి, పీఆర్ టీయూ కు చెందిన దామోదర్ రెడ్డి, తెలంగాణా యూ.టి.ఎఫ్ కు చెందిన చావా రవి, ఎస్ టి యు అధ్యక్షులు సదానంద గౌడ్, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రిటైర్డ్ అధికారుల సంఘం మహిళా అధ్యక్షురాలు ఉమా దేవి, ఎస్ టి ఎఫ్ అధ్యక్షులు డి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ఉధృతి

- ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం
- గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి

**ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశాలు**

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:-**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రిగారు శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి, గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రాజెక్టుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, దిగువ ప్రాంత ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చినందున మూడవ ప్రమాదహెచ్చరిక జారీ చేశామని, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న భారీ వరదతో నీటి మట్టం మధ్యాహ్ననికి ఏకంగా 48 అడుగులకు చేరుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని చెప్పారు.

# డా. ఎన్. బాలాచారికి జీవన సాఫల్య పురస్కారం



**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

మహాకవి డా. సినారె జయంతిని పురస్కరించుకొని న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలాచారికి (డా. నామోజు బాలాచారి) ప్రతిష్ఠాత్మక జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు.జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి శ్రీవాస వర్మ చేతుల మీదుగా డా. బాలాచారి పురస్కారం స్వీకరించారు.గత రెండున్నరేళ్లుగా డా. బాలాచారి అందిస్తున్న విశిష్ట సాహిత్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రచురణ నిలిచి పోయిన 'పునాస' సాహిత్య పత్రికను మళ్లీ క్రమం తప్పకుండా వెలువరించడమే కాకుండా, ప్రతి సంచికలో సీనియర్ సాహితీవేత్తలతో పాటు యువ రచయితలకు ప్రాధాన్యం కల్పిస్తూ వారికి పారితోషికం అందించే విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 'సాహిత్యవారం' పేరిట పుస్తకావిష్కరణలు, సాహిత్య ప్రసంగాలు, గ్రంథ సమీక్షలు నిర్వహిస్తూ సాహిత్య రంగంలో కొత్త ఆలోచనలకు నాంది పలికారన్నారు.

మహనీయుల జయంతులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ యువతలో సాహిత్య చైతన్యాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు.సాహితీ సదస్సులు, అరుదైన గ్రంథాల ప్రచురణ, సాహిత్య పరిరక్షణ మరియు ప్రాచుర్యానికి ఆయన చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమని నిర్వాహకులు కొనియాడారు.

ఈ పురస్కారం తెలంగాణ సాహిత్య రంగానికి లభించిన గౌరవంగా సాహితీవేత్తలు అభివర్ణించారు.. నిత్యం సాహిత్య సేవతో అకాడమీ సేవలను ప్రతి సాహితీ వేత్త అందేలా అలుపెరుగని కృషి చేస్తున్న డా.నామోజు బాలాచారి కి అభినందనలు తెలిపారు సాహితీ వేత్తలు.

# డీఏపీ ఎరువుల సత్వర సరఫరా కోరుతూ కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**



రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డాకు శుక్రవారం లేఖ రాశారు.జూలై నెలలో తెలంగాణకు అదనంగా డీఏపీ కేటాయించి పంపిణీ చేయడంతో రాష్ట్ర రైతుల అవసరాలను తీర్చడంలో కేంద్ర ఎరువుల శాఖ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వరి నాట్లు వేగంగా సాగుతున్నాయని, లక్ష్య విస్తీర్ణంలో దాదాపు 50 శాతం నాట్లు పూర్తయ్యాయని, మిగిలిన నాట్లు ఆగస్టు నెలలో పూర్తికానున్నందున డీఏపీ అవసరం గణనీయంగా పెరుగుతుందని లేఖలో వివరించారు.ఏప్రిల్ నుంచి జూలై వరకు రాష్ట్రానికి 2.20 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ ప్రణాళిక ఉండగా, ఇప్పటివరకు 1.55 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యాయని, జూలై 31 నాటికి రాష్ట్రంలో కేవలం 0.20 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ మాత్రమే ఉందని మంత్రి తెలిపారు. అలాగే కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులు డీఏపీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆగస్టు నెలకు 0.50 లక్షల మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్ నెలకు మరో 0.50 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీని కేటాయించాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో విజ్ఞప్తి చేశారు. తద్వారా ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల సరఫరా నిరంతరాయంగా కొనసాగి వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెట్రో ప్రయాణీకుల సౌకర్యవంతమైన ప్రయాణానికి మరిన్ని చర్యలు చేపట్టాలి



- హెచ్‌ఎంఆర్‌ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశం

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

మెట్రో రైల్ ప్రయాణీకులు సురక్షితంగా సులభతరంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశించారు. హెచ్ఎంఆర్ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల చైర్మన్ గా శ్రీ సంజయ్ జాజు తొలి సారిగా మెట్రో రైల్ నిర్వహణ, అభివృద్ధిపై సమీక్షించారు. బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన శుక్రవారం రోజున (శుక్రవారం) సచివాలయంలో జరిగింది. మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజా రవాణా వ్యవస్థలు అన్నిటిలోను ఒకే టికెట్ పై ప్రయాణించే విధానాన్ని అమలు చేసేలా తగు ప్రణాళిక ను రూపొందించాలని ఆయన సూచించారు. ఉమ్మడి యాప్ ని అభివృద్ధి చేసేలా టీజీఎస్ఆర్టీసీతో చర్చించాలని తెలిపారు. అలాగే మెట్రో ప్రయాణీకులకు రోజు వారీ, నెలవారీ పాస్ లను ప్రవేశపెట్టడానికి తగు మార్గాలను అన్వేషించాలని ఆయన ఆదేశించారు. మెట్రో మొదటి దశ స్వాధీనం, రెండవ దశ అనుమతుల తాజా ప్రగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశంలో చర్చించారు.అదనపు బోగీలను వీలైనంత త్వరగా సమీకరించడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో బోర్డు అఫ్ డైరెక్టర్లు మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, రోడ్లు,రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, డీజీపీ (శాంతి భద్రతలు) శ్రీ మహేష్ భగవత్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి సిక్తా పట్నాయక్, హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ వర్క్స్, సీవరేజ్ బోర్డు ఎండీ శ్రీ కే.అశోక్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.అజిత్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.






# "ఉత్తరాంధ్ర" ఇకపై "ఉత్తమ ఆంధ్ర" కావడం తథ్యం

ఉత్తరాంధ్ర దశాబ్దాలుగా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వలసలు పట్టి అనేక రాష్ట్రాలకు వెళ్లిపోవటం మనం చూసాం కానీ ఈ పరిస్థితి త్వరలోనే మారిపోనున్నది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దేశం నుండి ఉద్యోగాల కోసం ఉత్తరాంధ్రకి వలస వచ్చే రోజు తొందరలోనే ఉంది. దీనికి ప్రధాన కారణం డబుల్ ఇంజన్ సర్కార్.



కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాలు గడచిన రెండు సంవత్సరాలుగా ఉత్తరాంధ్రలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికి అనేక కార్యక్రమాలకి శ్రీకారం చుట్టింది. దానిలో ప్రధానమైనది ఈరోజు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం సర్వాంగ సుందరంగా సమస్త హంగులతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి చేతులమీదుగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జాతికి అంకితం చేయబడటం. 2700 ఎకరాలలో సుమారు 4700 కోట్లతో 3,800 మీటర్ల అతిపెద్ద రన్వే తో 60 లక్షల పైచిలుకు ప్రయాణికులకి సేవలందించగల 25 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేయదగ్గ సామర్థ్యం కలగటంతో పాటు ఏవియేషన్ అకాడమీ, పైలట్ శిక్షణ కేంద్రం తో ఉత్తరాంధ్రలో తయారీ ఐటి రక్షణ మత్స్య పర్యాటకం వంటి వివిధ రంగాలకి ఊతం అందిస్తూ ప్రత్యక్ష పరోక్షంగా వేలాది ఉద్యోగాలు ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ప్రతీకగా నిలవనుంది.

ఈ ప్రాంతానికి ఇప్పటికీ ప్రధాని మోడీ గారి సహకారంతో హరిత హైడ్రోజన్ ఉత్పత్తికి పరిశ్రమ, విశాఖ రైల్వే జోన్, గిరిజన విశ్వవిద్యాలయం, డేటా సెంటర్, మిట్టల్ స్టీల్ ప్లాంట్, విజయనగరంలో మరో స్టీల్ ప్లాంట్, ఫిషింగ్ హార్బర్లు, మూలపేటలో పోర్ట్, విశాఖలో క్రూజ్ టెర్మినల్, బిపిసిఎల్ విస్తరణ, విశాఖ స్టీల్ ప్లాంట్ కి పునరుద్ధరణ ప్యాకేజీ, రక్షణ రంగంలో తయారీ పరిశ్రమలు వంటివి అనేక సంస్థలు ఏర్పడ్డాయి కొన్ని పనులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి చొరవతో ఉత్తరాంధ్రలో అనేక ఐటీ పరిశ్రమలు టిసిఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, రహేజా ఐటీ పార్క్, గూగుల్ మరియు రిలయన్స్ డేటా సెంటర్ వంటి అనేక సంస్థలు వారి కార్యకలాపాలు మొదలుపెట్టాయి కొన్ని పనులు జరుగుతున్నాయి.

ప్రధాని మోడీ గారి సహకారంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో జాతీయ రహదారుల విస్తరణ వేగంగా జరిగాయి అలాగే విశాఖ రాయపూర్ ఎక్స్ప్రెస్ హైవే పనులు తుది దశకి వచ్చాయి. రైల్వే నెట్వర్క్ కూడా గణనీయంగా పెంచుతూ ఇప్పుడున్న రెండు లైన్ల రైల్వే నెట్వర్క్ కి మరో రెండు లైన్లు జోడిస్తూ ఇటీవల కేంద్ర క్యాబినెట్లో పదివేల కోట్లు మంజూరు చేశారు. విశాఖ రైల్వే స్టేషన్ కూడా వందల కోట్లతో ఆధునికరిస్తున్నారు. ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా 18 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు జాతికి అంకితం చేస్తున్నారు కొన్ని శంకుస్థాపనలు చేస్తున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృఢ సంకల్పంతో ప్రజలు ఆశీర్వదించిన ఈ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఉత్తరాంధ్ర ఇకపై ఉత్తుత్తి ఆంధ్ర కాదు ఉత్తమ ఆంధ్రగా మారటం తథ్యం.




పెద్దిరెడ్డి రవికిరణ్,
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్

# "కాంగ్రెస్ కట్టిన వరద కాలువల ద్వారానే ఎల్లంపల్లికి జలకళ...

**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**




శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద జలాలతో కళకళలాడుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వాలు రూపొందించిన శాస్త్రీయ ప్రణాళికలకు నిదర్శనమని, ఈ పరిణామంతో బీఆర్ఎస్ నాయకులు సంవత్సరాలుగా ప్రజలను నమ్మించిన అబద్ధాలన్నీ ఒక్కసారిగా కూలిపోయాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.శుక్రవారం సీఎల్పీ మీడియా సెంటర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం పూర్తిస్థాయిలో నిండిందని, అక్కడి నుంచి మిడ్ మానేరు, లోయర్ మానేరు సహా దిగువన ఉన్న రిజర్వాయర్లకు నీటి విడుదలకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రావిటీ ఆధారిత వరద కాలువలతో రూపొందించిందని తెలిపారు. అందువల్లే ఈరోజు ఎలాంటి ఎత్తిపోతల అవసరం లేకుండానే వరద జలాలు సహజసిద్ధంగా ఎల్లంపల్లికి చేరాయని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద మోటార్లు ఆన్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హంగామా చేశారని, కానీ ఎలాంటి పంపింగ్ అవసరం లేకుండానే ఎల్లంపల్లి జలాశయం నిండిపోవడంతో వారి వాదనలు పూర్తిగా తేలిపోయాయని అన్నారు. "మా వల్లే నీళ్లు వచ్చాయి" అంటూ గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకుల మాటలకు ప్రకృతి స్వయంగా సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి హరీష్ రావు నెల రోజుల సమయం ఇస్తే నీటిని ఎత్తిపోస్తానని గొప్పలు చెప్పారని, కానీ ఈరోజు ఎలాంటి లిఫ్టులు లేకుండానే నీరు ఎల్లంపల్లికి చేరిందని గుర్తుచేశారు. ఇప్పుడు హరీష్ రావు తన వ్యాఖ్యలపై ప్రజలకు వివరణ ఇవ్వాలని మంత్రి అన్నారు.ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన బీఆర్ఎస్ ప్రజల కష్టసుఖాలను పక్కనపెట్టి రాష్ట్రంలో కరువు రావాలని, రైతులు నష్టపోవాలని, ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. వర్షాలు బాగా కురిస్తే ఓర్వలేకపోవడం, రైతులు ఆనందంగా నాట్లు వేస్తుంటే బాధపడటం బీఆర్ఎస్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి కీలక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టుల నాణ్యతపై ఏనాడూ ప్రశ్నలు రాలేదని, నిర్మాణ లోపాల ఆరోపణలు కూడా లేవని చెప్పారు. కానీ బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు ప్రజల ముందే ప్రశ్నార్థకంగా మారిందన్నారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మధ్యలో నిలిపివేసి, కమిషన్ల కోసం భారీ ఎత్తిపోతలతో కూడిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే సహజ గ్రావిటీ ద్వారానే నీటి సరఫరా జరిగేదని పేర్కొన్నారు. కానీ ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకే బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నాయకులను ఒక్కరోజు కూడా పరిశీలనకు అనుమతించలేదని, మేడిగడ్డ వద్ద శాశ్వత పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి అడ్డుకున్నారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ బీఆర్ఎస్ నాయకులకు కూడా మేడిగడ్డ సందర్శనకు అనుమతి ఇచ్చిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చకు తీసుకొస్తే బీఆర్ఎస్ సభ్యులు చర్చ నుంచి తప్పించుకున్నారని ఆరోపించారు. ఇంజినీర్లు కూడా మీరే, డిజైనర్లు కూడా మీరే అంటూ గొప్పలు చెప్పుకున్న నాయకులు ఇప్పుడు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.గతంలో "ఎల్‌నినో వల్ల కాదు... రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు" అంటూ నిరాధార ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా కురుస్తున్న వర్షాలపై ఏమి చెబుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం, సాగునీటి భద్రత, వ్యవసాయాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, అందుకే ఉత్తర తెలంగాణలో ఈ ఏడాది విస్తారంగా సాగు జరుగుతోందని, అధిక వరి దిగుబడులకు పరిస్థితులు అనుకూలిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజలు కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి పరమావధి అని మంత్రి స్పష్టం చేశారు.

# మాసబ్‌ట్యాంక్‌లోని ఫిష్ క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

- **మాసబ్‌ట్యాంక్‌లోని ఫిష్ క్యాంటీన్‌ను పరిశీలించి నిర్వహణ, పరిశుభ్రతపై అధికారులతో సమీక్ష**
- **క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న మెనూ, చేపల వంటకాల గురించి వివరాలు తెలుసుకున్న మంత్రి**
- **నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని ఆదేశం**
- **చేపలు అధిక ప్రోటీన్లు, పోషకాలు కలిగిన ఆహారమని, ప్రజలు చేపల వినియోగాన్ని పెంచుకోవాలని సూచన**
- **ఫిష్ క్యాంటీన్ సేవలను మరింత మంది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం**
- **క్యాంటీన్‌ను ఆధునిక సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశం**

**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**

రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర మత్స్యశాఖ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గారికి మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీమతి నిఖిల, అదనపు డైరెక్టర్ శ్రీ మురళీకృష్ణతో పాటు శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి గారు మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడి నిర్వహణ, పరిశుభ్రత, ఆహార నాణ్యత, వినియోగదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న చేపల వంటకాలు, మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేపలు అత్యంత పోషక విలువలు కలిగిన ఆహారమని, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో చేపల వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మరింత మంది ప్రజలకు ఫిష్ క్యాంటీన్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, క్యాంటీన్‌ను మరింత ఆధునికంగా అభివృద్ధి చేయాలని సూచించారు.



# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) మరియు మ్యాపింగ్ ప్రక్రియపై ఈసీఐ సెక్రటరీ నవీన్ కుమార్ సమీక్ష

**మేడ్చల్ వెలుతురు జూలై 31:**







శక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ఎన్నికల సంఘం (ECI) సూచనల మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఫారమ్‌ల డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియల పురోగతి పై EROలు మరియు AEROలతో భారత ప్రభుత్వ ఎన్నికల కమీషన్ (ఈసీఐ) సెక్రటరీ నవీన్ కుమార్ సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా మరియు రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ' (Special Intensive Revision - SIR) పురోగతిని సమీక్షించడం ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగానికి ఈసీఐ పలు కీలక ఆదేశాలు జారీ చేసింది . ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా బృందం సబ్-డిస్ట్రిక్ట్ బృందంతో పాటు బాగా పని చేస్తున్నప్పటికి ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత వెనుకబడి ఉన్న కొన్ని ప్రాంతాలు ఉన్నాయని, దానికి గల కారణాలు డిఈఓ, ఎఈఓలు వివరించారన్నారు. ఉన్నరెండురోజుల గడువును మీరు సద్వినియోగం చేసుకొని BLO (బూత్ లెవల్ ఆఫీసర్లు) లతో కలిసి పని చేసి తద్వారా నిర్ణీత సమయం కంటే ముందే నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఫారాల సమస్య జిల్లాలో ఎక్కువగా ఫారమ్‌లు/ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని ERO (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) లందరూ వారి BLO సూపర్‌వైజర్లు BLO లతో మాట్లాడాలన్నారు. ఫిర్యాదులు చేసిన ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషన్ ఈ సమస్య పట్ల చాలా కచ్చితంగా ఉందని, వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో మ్యాపింగ్ కానివి చాలా ఉన్నాయని, అందులో షిఫ్ట్ అయిన వారు ఎక్కువగా ఉన్నారని, వారితో మాట్లాడి తుది నిర్ణయం తీసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లకు ప్రతిస్పందనలు వస్తున్నాయా? మీరు కాల్ చేసేవారి సమస్యలను పరిష్కరించగలుగుతున్నారా? అని కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువ సంఖ్య లో నోటీసులు జారీ చేయవలసి ఉన్నాయని గమనించడం జరిగిందని, ప్రతి నోటీసును ఓటర్లకు అందించాలి, ప్రతిస్పందనలను సేకరించాలి, ఆ ప్రతిస్పందనలను పట్టికలతో పాటు ERO లు పరిశీలించాల్సి ఉంటుందని అన్నారు. ERO లకు ఇది చాలా పెద్ద టాస్క్ అవుతుందన్నారు. సర్ ప్రక్రియ గడువు ఇంకా రెండు రోజుల సమయమే ఉన్నందున ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు ఖచ్చితంగా ప్రభుత్వ భవనాలలోనే కొనసాగించాలని, ప్రైవేటు భవనాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ భవనాలకు, కమ్యూనిటి హాళ్లకు మార్చాలని సెక్రటరీ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 1,200 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని హేతుబద్ధీకరణ (Rationalization) చేపట్టాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల మార్పులు లేదా ఇతర సవరణలు చేసే ముందు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా 5 అసెంబ్లీ నియోజకవర్గాలు (మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్) కలిగిన అర్బన్ జిల్లా అని, 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా 24.60 లక్షలు కాగా, 2025 నాటికి 48 లక్షలకు చేరుకుంటుందని వివరించారు. ఎన్యుమరేషన్ & డిజిటైజేషన్ పురోగతి, ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, ఇప్పటివరకు డిజిటైజ్ అయిన వివరాలను తెలియజేసారు. సేకరించలేని (Uncollectable) ఫారమ్‌లతో కలిపి మొత్తం ఎనభై ఐదుశాతం పని పూర్తయిందని, రాబోయే 1-2 రోజుల్లో మిగిలిన 15-16% డిజిటైజేషన్ పూర్తి చేస్తామన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) మరియు మ్యాపింగ్ ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డిఈఓ సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, నియోజక వర్గం వారీగా ERO వెంకట్ రెడ్డి, సంచిత్ గంగ్వార్, పింకెష్ కుమార్,రాధిక గుప్తా, మయాంక్ సింగ్, ఆర్డిఓ మాలతి, ఎఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈసీఐ సెక్రటరీ నవీన్ కుమార్ మేడ్చల్ నియోజకవర్గం తిమ్మాయిపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూల్లపల్లిలలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి సర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, బిఎల్‌ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఆరుట్లలో సర్ ఓటర్ సవరణ ప్రక్రియ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన మంచాల తహసిల్దార్

- **అర్హులైన వారి ఓట్లు కోల్పోకుండా పకడ్బందీగా ఓటర్ సవరణ ప్రక్రియపూర్తి చేయాలి మంచాల మండలం తహసిల్దార్ వెంకట ప్రసాద్ రావు**

**మంచాల వెలుతురు జులై 31:**



మంచాల మండలం ఆరుట్లగ్రా మం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటర్ సవరణ ప్రక్రియ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన మంచాల మండలం తహసిల్దార్ వెం కట ప్రసాద్ రావు ఈసందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఓటర్ సవరణ ప్రక్రియ గడువు ఆగ స్టు3వతేదీ రోజు ముగుస్తుంది గ్రామాల్లోని బిఎల్ఓ అధికారులు ఎస్ఐఆర్ ఓటర్ సవరణ ప్రక్రి యను వేగవంతంచేసి అర్హులైన ప్రతిఒక్కరి ఓటు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకొని పగడ్బందీ గా పూర్తి చేయాలి అని బిఎల్ ఓ అధికారులకు సూచనలు ఇచ్చారు మంచాల మండలంలోని ప్రజలు ఇప్పటివరకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ సవరణ ఫారం ఇవ్వకపోతే వెంటనే ఇచ్చి మీ ఓట్లు కోల్పోకుండా చూసుకోవాలని లేదంటే ఓట్లు కోల్పోతారు అని బిఎల్ ఓ అధికారుల కు సహకరించి మీ ఓట్లు కోల్పోకుండా ఓటర్ సవరణ ప్రక్రియ పారం అందజేసి మీ ఓట్లు నమో దు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మంచాల మండలం డిప్యూటీ తహసిల్దార్ వినోద్ ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఆరుట్ల జిపిఓ సుహసిని ప్రజాగా ళం దామెర భూపాల్ బిఎల్ ఓ అధికారులు డ్వాక్రాసంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ అండ్ స్టూడియో ఘన ప్రారంభోత్సవం

**ఎల్బీ నగర్, వెలుతురు జులై 31:**



హయత్‌నగర్‌లోని బావర్చి హోటల్ పక్కన, విజయవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ అండ్ స్టూడియోను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఫోటో & వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు సూరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సత్తార్ పాషా, పాక అశోక్ యాదవ్, మన్నె భీమ్ రెడ్డి, కందగట్ల సుధాకర్ రెడ్డి, వినోద్ కన్నా, మైల చంద్రశేఖర్ మాట్లాడుతూ, వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన ఫోటో, ప్రింటింగ్ సేవలను అందించనున్నట్లు తెలిపారు.

స్టూడియోలో అందుబాటులోనున్న సేవలు:

అన్ని రకాల వుడ్, డిజైనర్ ఫోటో ఫ్రేమ్స్

ఎల్ఈడీ ఫోటో ఫ్రేమ్స్

ఫోటో, పేరు, లోగోతో కప్ ప్రింటింగ్

ఫోటో, టెక్స్ట్, లోగోతో టీ-షర్ట్ ప్రింటింగ్

అన్ని దేశాల ప్రమాణాలకు అనుగుణంగా ఇన్‌స్టంట్ వీసా ఫోటోలు

VHS, VHS-C, 8MM, DV, HDV తదితర పాత వీడియోలను డిజిటల్ ఫార్మాట్‌లోకి మార్పిడి

**ప్రత్యేకతలు:**

అత్యుత్తమ నాణ్యత గల ప్రింటింగ్

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

సహజ రంగులతో స్పష్టమైన ప్రింట్లు

వేగవంతమైన సేవలు

వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ప్రత్యేక ఆర్డర్ల తయారీ

మరిన్ని వివరాలకు: 95500 70004

"మీ జ్ఞాపకాలను భద్రపరచండి... మీ ఆనందాన్ని ముద్రించండి..."

# తపస్ ఆధ్వర్యంలో నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొందాం మన సమస్యలను పరిష్కరించుకుందాం

- **తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు పూజరి రమేశ**

**ఇబ్రహీంపట్నం వెలుతురు జులై 31:**





ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు ప్రధాన కా ర్యదర్శి పూజారి రమేషశ మాట్లాడుతూ నేడు ఇందిరాపార్క్ వద్ద జరిగే తపస్ మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఈసందర్భంగా మీడి యా సమావేశంలో మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ధర్నాచౌక్ ఇందిరాపార్క్ వద్ద తపస్ చేస్తున్న ధర్నాలో మనం అధిక సంఖ్యలో కదలివచ్చి పా ల్గొంటే ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల ప్రధాన సమస్యలైనా పిఆర్సి అమలు పెండింగ్ డిఎల విడుదల2003 డిఎస్ సి టీచర్లకు సిపిఎస్ అమలు.మానిఫెస్ట్ లో ఇచ్చిన మాటప్రకారం సిపిఎ స్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి పెండింగ్ బిల్లుల మంజూరు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు మరియు కేజీబీవీ టీచర్లకు29రోజుల సమ్మెకాలపు వేతనం చెల్లించి కనీసవేతన స్కేలును అమ లు చేయాలని ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం జీవో నెంబర్ 25ను సవరించాలి మోడ ల్ స్కూల్ టీచర్లకు 010పద్దును అమలు చేయాలని అన్నీగురుకుల పాఠశాలల్లో సమస్యలు ప రిష్కరించాలని విద్యాశాఖలో 190జీవోను అమలు చేసి 317 బాధితులకు తాత్కాలిక ఉపశమ నం కలిగించాలని 2008 కాంట్రాక్టు టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని టెట్ అర్హత మార్కులను అందరు టీచర్లకు 40శాతంగా ఏం చేయాలని మరియు విద్యాసంస్థలకు సంవత్సరం ప్రారంభం లోనే నిధులు మంజూరు చేయాలని వంటి అనేక విద్యారంగా ఉపాధ్యాయ మరియు ఉద్యోగు ల సమస్యల పరిష్కారం కోసం తపస్ చేస్తున్న ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చే యాలని అన్నారు

# ఆరుట్ల గ్రామంలో రేపు బిఅర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఏర్పాటు



- **ఆరుట్ల గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు పూన్నం రాము**

**మంచాల వెలుతురు జులై 31:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బి ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు పూన్నం రాము మాట్లా డుతూ మానవ సేవయే మాధవ సేవ అంటూఎన్నో సామాజిక కార్యక్రమాలుసమాజ సేవలుఅం దిస్తూ ఎంతో మంది పేదలకు అండగా ఉంటూ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఅర్ఆర్ ఫౌం డే షన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి గారు ఆరుట్లగ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తు న్నారు తేదీ 02/ఆగస్టు/2026 ఆదివారం రోజు ఉదయం 9 గం.ల నుండి మధ్యానం2 గం.ల వర కు సాయి కీర్తన్ రెడ్డి లెగసీట్రస్ట్ నిర్వహణలో పయనీర్ ఆసుపత్రి సాదురాం కంటి ఆసుపత్రి వైద్య బృందం చేత బిఅర్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్ న్యూరాలజీ ఆర్థో పెడిక్ పిల్లల వైద్యసేవలు కంటి వైద్య సేవలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేస్తారు ఈ కార్యక్రమానికి బిఅర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బూడిద రాంరెడ్డి గ్రామ సర్పంచ్ శోభకు మార్ ఉప సర్పంచ్ నుకం రాజు ముదిరాజ్ పాలకవర్గం హాజరవుతారు కాబట్టి గ్రామప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోగలరని కోరుకుంటున్నాం కార్యక్రమంలో బి అర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాహమ్మద్ సద్దాం హుస్సేన్ కొత్తపల్లి సాయిగౌడ్ బైకని మహేంద ర్ యాదవ్ బర్మలవెంకటేష్ మహమ్మద్ షాకీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్స్ & బైట్స్‌లో ప్రిన్స్ క్యాఫెటీరియా ఘన ప్రారంభం

**ఎల్బీనగర్, వెలుతురు జూలై 31:**






క్రికెట్ అభిమానులు, కుటుంబాలు, ఫుడ్ ప్రియుల కోసం మరో ప్రత్యేక ఆకర్షణ అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్‌లోని బ్యాట్స్ & బైట్స్ ప్రాంగణంలో ప్రిన్స్ క్యాఫెటీరియా శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు షేక్ ఇజర్ మాట్లాడుతూ, రుచికరమైన ఆహార పదార్థాలు, చల్లటి పానీయాలతో పాటు డ్రైవ్-ఇన్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ప్రిన్స్ క్యాఫెటీరియాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నలుపు-బంగారు (బ్లాక్ అండ్ గోల్డ్) థీమ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఈ క్యాఫెటీరియాలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడుపుతూ నాణ్యమైన ఆహారాన్ని ఆస్వాదించవచ్చని చెప్పారు.వివిధ రకాల అల్పాహారాలు, భోజన పదార్థాలు, చల్లటి పానీయాలు అందుబాటులో ఉండటంతో పాటు క్రికెట్ ఆడుతూ లేదా వీక్షిస్తూ డ్రైవ్-ఇన్ అనుభూతిని పొందేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, ఉత్తమ సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ఈ కొత్త అనుభూతిని ఆస్వాదించాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో షేక్ ఈబాల్ సాహెబ్, షేక్ సల్మాన్, షేక్ సోయల్, షేక్ సాయల్, షేక్ సాహెబ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు."రుచికరమైన ఆహారం – ఆహ్లాదకరమైన వాతావరణం – క్రికెట్ సందడి... ఇవన్నీ ఒకేచోట అందించే ప్రిన్స్ క్యాఫెటీరియాకు అందరికీ హృదయపూర్వక స్వాగతం."

# ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు తల్లిపాల ప్రాముఖ్యత

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 31:**

తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు "ప్రపంచ తల్లిపాలు వారం" ను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు మరియు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడతారు.

ఈ సంవత్సరం ప్రపంచ ఇతివృత్తం "తల్లిపాలకు ప్రాధాన్యత ఇద్దాం: సుస్థిరమైన సహాయ వ్యవస్థలను ఏర్పాటు చేద్దాం".

### 1. తల్లిపాల ప్రాముఖ్యత

తల్లిపాలు నవజాత శిశువుకు అత్యంత సంపూర్ణమైన మొదటి ఆహారం. దీనిని "ద్రవ స్వర్ణం" అని కూడా పిలుస్తారు.

### తల్లిపాలు శిశువుకు మొదటి టీకాగా పనిచేస్తాయి

పుట్టుకతోనే రోగనిరోధక శక్తిని అందించి అనేక వ్యాధుల నుండి కాపాడతాయి.

### శిశువుకు లాభాలు:

సంపూర్ణ పోషణ: మొదటి 1000 రోజులలో శిశువుకు కావాల్సిన అన్ని పోషకాలు, రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారా లభిస్తాయి

### రోగనిరోధక శక్తి:

తల్లిపాలు తాగే శిశువులలో అతిసారం, న్యుమోనియా, ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం చాలా తక్కువ

### ఆరోగ్యకరమైన ఎదుగుదల:

మెదడు మరియు శరీర ఎదుగుదలకు తోడ్పడి జీవితాంతం ఆరోగ్యానికి పునాది వేస్తుంది.

తల్లి నుండి సంక్రమించిన యాంటీబాడీలతో నిండి ఉండటం వలన శిశువును వైరస్‌లు మరియు బ్యాక్టీరియా నుండి రక్షిస్తాయి.

చెవి ఇన్ఫెక్షన్లు, కడుపులో పురుగులు, విరేచనాలు మరియు న్యుమోనియా వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది.

### దీర్ఘకాలిక ఆరోగ్యం మరియు సంరక్షణ:

ఆస్తమా, ఊబకాయంవ్యాధులను నివారిస్తుంది

టైప్ 1 మధుమేహం మరియు ఆకస్మిక శిశు మరణ సిండ్రోమ్ (SIDS) ప్రమాదాలను తగ్గిస్తుంది.

తక్షణ ప్రారంభం: పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల నవజాత మరణాలను తగ్గించవచ్చు. తెలంగాణలో 80% నవజాత శిశువులు మొదటి రోజునే తల్లిపాలు తాగుతున్నప్పటికీ, కేవలం 38% మంది మాత్రమే మొదటి గంటలో ప్రారంభిస్తున్నారు

### తల్లికి లాభాలు:

a.శారీరక పునరుద్ధరణ మరియు ఆరోగ్యం:

రక్తస్రావం తగ్గడం: గర్భాశయం సంకోచించడానికి సహాయపడుతుంది మరియు ప్రసవానంతరం రక్తస్రావాన్ని తగ్గిస్తుంది.

కేలరీల దహనం: పాలు తయారు చేయడానికి రోజుకు సుమారు 500 అదనపు కేలరీలను ఉపయోగిస్తుంది, ఇది బరువు లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది.

వ్యాధుల ప్రమాదం తగ్గడం: టైప్ 2 మధుమేహం, అధిక రక్తపోటు మరియు గుండె జబ్బుల వంటి దీర్ఘకాలిక అవకాశాలను తగ్గిస్తుంది.

### b. మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సు

హార్మోన్ల పెరుగుదల: ఆక్సిటోసిన్‌ను విడుదల చేస్తుంది, ఇది మీకు ప్రశాంతంగా అనిపించడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడే హార్మోన్.

డిప్రెషన్ ప్రమాదం తగ్గడం: ప్రసవానంతర డిప్రెషన్ మరియు ఆందోళన వచ్చే అవకాశాలను తగ్గించవచ్చు.

బలమైన బంధం: తల్లి మరియు బిడ్డ మధ్య సన్నిహిత భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరుస్తుంది.

సిఫార్సు: పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే, ఆ తర్వాత 2 సంవత్సరాల వరకు ఇతర ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలి.

### 2. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలు

వారోత్సవాలు: ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు వారం రోజుల పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ర్యాలీలు, సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు

### మానవ పాల బ్యాంకు:

నీలోఫర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోని మొదటి మానవ పాల బ్యాంకు ఏర్పాటు. అకాల శిశువులకు ఇది వరంగా ఉంది

సామాజిక అవగాహన:

అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాలలో గర్భిణీలు, బాలింతలకు సరైన పాలిచ్చే పద్ధతులు, పోషకాహారం, అపోహలపై అవగాహన

### కుటుంబ భాగస్వామ్యం:

తండ్రులు, కుటుంబ సభ్యులను కూడా తల్లిపాలకు మద్దతు ఇవ్వాలని ప్రోత్సహించడం

### ముగింపు

తల్లిపాలు ఇవ్వడం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదు, ఇది కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వం అందరి ఉమ్మడి బాధ్యత. మహిళా శిశు సంక్షేమ శాఖ తెలంగాణలోని ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు కృషి చేస్తోంది. ఈ వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కోరుతున్నాము.



**తెలంగాణ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ**

# నేతన్న భరోసా, నేతన్న పొదుపు బకాయి నిధులను వెంటనే విడుదల చెయ్యాలి

- **గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

**మోత్కూర్, జులై 31,వెలుతురు న్యూస్ :**



ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా, నేతన్న పొదుపు పథకాలకు సంబందించిన నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వెంటనే విధులను విడుదల చేసి చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో చేనేత కార్మికులతో కలసి ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న పొదుపు పథకం ప్రస్తుత ప్రభుత్వం కొన సాగిస్తున్నప్పటికి, అమలులో జాప్యం చేస్తుందని, చేనేతకార్మికులకు వచ్చిన వేతనంలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కార్మికులు పొదుపు ఖాతా RD వన్ బ్యాంకు ఖాతల్లో జమ చేస్తున్నప్పటికి, ప్రభుత్వం జమ చేయవలసిన RD టూ నిధులను సంవత్సర కాలంగా బ్యాంకు ఖాతల్లో జమచేయకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా క్రింద, ప్రతినెల నేత కార్మికునికి నెలకు రూ 2000లు అనుబంధ కార్మికునికి వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమచేస్తామని ప్రకటించి, ఏడాదికి నాలుగు విడతల్లో అమలు చేస్తామని, ఇప్పటి వరకు కేవలం ఒక్క విడత డబ్బులు నేతకార్మికునికి రూ 4500/లు అనుబంధ కార్మికునికి రూ 1500 లు మాత్రమే కార్మికుల ఖాతల్లో జమ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నేతన్న భరోసా, నేతన్న పొదుపు లకు సంబంధించిన బకాయి నిధులను విడుదలచేసి కార్మికులు ఖాతల్లో జమ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, చింతకింది సోమరాజు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

**నూతనకల్ జూలై31(వెలుతురు )**



మండల పరిధిలోని మిర్యాల ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఎంపీడీవో సునీత ఆకస్మిక తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పరిశీలించారు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి వేడి భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి,కుకింగ్ మాస్టర్ కి సూచించారు అనంతరం బిక్కుమల్ల గ్రామం లో కొత్తగా నిర్మించిన సమ భావన సంఘం బిల్డింగును పరిశీలించారు, మార్కండేయ పవర్ లూమ్ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో బిక్కు మల్ల సర్పంచ్ మమత అనుప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఆకుల ఉమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 31:**



మండలం నీర్నంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వేముల వీరేశం ప్రధాన అనుచరుడు నోముల విష్ణు సోదరుడు నోముల లింగస్వామి కుమారుడు నోముల అభిరామ్ జన్మదినం సందర్భంగా ఎంపీ యుపిఎస్ నీర్నంల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగినది. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తోపాటు ఆటలు కూడా ప్రధానంగా ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులను తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల విష్ణు నోముల లింగస్వామి,నోముల కృష్ణ ప్రధానోపాధ్యాయులు రవి ఉపాధ్యాయులు కాకి శ్రీనివాస రెడ్డి, లింగస్వామి,విగ్నేశ్వర రాణి, కృపారాణి, నవ్య, నవనీత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాగిబావి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

**మోత్కూర్, జులై 31,వెలుతురు న్యూస్ :**

మోత్కూర్ మండలంలోని రాగిబావి గ్రామంలో ఆర్.ఐ ఇంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ గారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని కులాలు సమానమేనని కుల వివక్షత అనే పదమే రాకుండా ఊరంతా కలసి మెలసి ఉండాలని అన్నారు.గ్రామంలోని దళిత కాలనీ లలో సుమారుగా 40 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇంటి పై నుండి సుమారుగా 5,6 సంవత్సరాల క్రితం కాలనిలో ఉన్న విద్యుత్ సమస్య ను పరిష్కరించడం కోసం ఒక ఇంటి పైనుండి విద్యుత్ వైర్లు తీశారు కానీ తీగల కింద ఇల్లు నిర్మించుకోలేదని వెంటనే సంబందిత అధికారులు అట్టి వైర్లు తొలగించాలని కోరారు.గత ప్రభుత్వం ఇక్కడ దళితులకు మూడేకరాల భూమి పంపిణి చేశారని అట్టి భూములకు నిత్యం దారి సమస్యలతో దళిత రైతులు ఇబ్బంది పడుతున్నారని రెవిన్యూ అధికారులు వెంటనే హద్దులు తేల్చి సమస్య పరిష్కరం చెయ్యాలని కోరారు. అట్టి భూములకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా బోర్లు వేయించారు కానీ విద్యుత్ లైన్ తీయించి నీటిని అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా ఎస్సి కార్పొరేషన్ ED గారిని సమావేశంలోనే ఫోన్ చేసి కోరారు. జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ప్రైవేట్ స్కూల్లాల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నుండి బకాయిలు రాకపోవడంతో బలవంతంగా మొదటి క్లాస్ వాళ్ళను మాత్రమే తీసుకున్నారని ఐదవ తరగతి విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఇప్పటి వరకు దరఖాస్తులు తీసుకొని డ్రా తియ్యకపోవడంతో ఆ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే అట్టి సమస్యను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గారు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి, డిఈ రామావత్ మంగులాల్, పంచాయతీ రాజ్ ఏఈ దేగవత్ శివ,



పంచాయతీ సెక్రెటరీ గజ్జి చంద్రశేఖర్, Gpo ప్రవీణ్, ANM పార్వతి, ఆశావర్కర్ నవ్య, అంగన్వాడీ టీచర్ స్వప్న, రేషన్ డీలర్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు ఎలుగు యాదిరెడ్డి, కరుణాకర్, నర్సింగరావు, అన్నపూర్ణ, పూజ ఉపేందర్,గ్రామస్తులు చంద్ర శేఖర్ రెడ్డి, రాంపాక మల్లేష్, బండారి యాదయ్య, చంద్రయ్య, అమృతరెడ్డి, సాలమ్మ, వెంకటమ్మ, స్వాతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యపానం విక్రయం నిషేధం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 31:**




సిరిపురం గ్రామంలో ఆగస్టు 1వ తేది నుండి జరిగే బెల్ట్ షాపుల ద్వారా మద్యపానం విక్రయం నిషేధించాలని గ్రామ పాలకవర్గం గ్రామసభ ద్వారా ప్రజలందరూ ఏకగ్రీవం చేసిన తీర్మానాన్ని రామన్నపేట సిఐ కి ఎస్సై కి మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ తీర్మానాన్ని ఎవరైనా ఉల్లంఘించినచో వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష, రమేష్ వార్డు సభ్యులు జెల్ల సూర్య, కళా శ్రీనాథం గాదె శంకరయ్య, కూనూర్ రమేష్, పున్న వెంకటేశం, పగడాల లక్ష్మి, మోటే స్వామి, కంకల అర్చన, మల్లేశం, కట్ట భాను శ్రీ, సతీష్ రెడ్డి, గాదే యాదగిరి, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉపేందర్ రావుకు ఘన సన్మానం

- **ZPHS గుండాలలో ఉద్యోగ విరమణ వేడుక భావోద్వేగం..**
- **విద్యా సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు**

**గుండాల జూలై 31( వెలుతురు):**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) గుండాలలో ఎస్ఏ (ఇంగ్లిష్) ఉపాధ్యాయుడు కళాశికం ఉపేందర్రావు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దేవనబోయిన అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉపేందర్రావు విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల బోధన అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని వక్తలు కొనియాడారు. విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, పాఠశాలకు ర్యాక్‌లు, దూర ప్రాంతాల నుంచి వచ్చే పది మంది బాలికలకు సైకిళ్లు అందించడం అభినందనీయమన్నారు.

జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.PRTUTS మండల అధ్యక్షుడు జంపాల రాజు మాట్లాడుతూ, MRP, DRP, SRPగా ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించడంతో పాటు పాఠ్యపుస్తకాల రూపకల్పనలోనూ ఉపేందర్రావు చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో PRTU మండల ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, జె.రామకృష్ణ, మండల కార్యదర్శి కూరెల్ల రవి, ఆర్. భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణయ్య, ఝాన్సీ రాణి, రాణి, నిజాం, శిరీష, కవిత, నర్సమ్మ, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, చిత్తరంజన్, సుధాకర్, ఉపేందర్ రావు బంధుమిత్రులు, CRP దేవనబోయిన లింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్ని ఉపేందర్రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్సిసి సి పరీక్షల్లో ఏ గ్రేడ్ సాధించిన విద్యార్థికి అభినందనలు తెలిపిన ప్రధానాచార్యులు ఆచార్య రహత్ ఖానం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 31:**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వడ్లకొండ చందు ఎన్సిసి సి పరీక్షలో ఏ గ్రేడ్ సాధించిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అభినందించారు.31 తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన సి పరీక్షలో వడ్లకొండ చందు ఏ గ్రేడ్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఎన్సిసి మంచి క్రమశిక్షణను పెంపొందింపజేయడమే కాకుండా మంచి ఉపాధిని కలిగిస్తుందని అందువల్ల విద్యార్థులు ఎన్సిసిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూత

- **రామారం MPPSకు రూ.17 వేల విలువైన QLED TV అందించిన కల్వల నరేష్**
- **చిన్నారుల డిజిటల్ విద్యకు అండగా నిలిచిన దాత**

**గుండాల జూలై 31( వెలుతురు):**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో రామారం గ్రామానికి చెందిన శ్రీ కల్వల నరేష్ తన ఉదారతను చాటుకున్నారు. రామారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (MPPS)లోని ప్రీ–ప్రైమరీ విద్యార్థుల అభ్యాసం కోసం సుమారు రూ.17,000 విలువైన అత్యాధునిక QLED TVను పాఠశాలకు విరాళంగా అందజేశారు.ఈ టీవీ ద్వారా చిన్నారులు అక్షరాలు, సంఖ్యలు, రైమ్స్, విద్యా వీడియోలు, చిత్రాలు, యానిమేషన్ పాఠాల ద్వారా సులభంగా నేర్చుకునే అవకాశం లభించనుంది. తెలుగు, ఇంగ్లీష్ ఉచ్చారణ మెరుగుపడటంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడనుంది. పరిశుభ్రత, క్రమశిక్షణ, మంచి అలవాట్లు వంటి విలువలను కూడా ఆకర్షణీయమైన వీడియోల ద్వారా పిల్లలకు బోధించవచ్చని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామ ప్రజలు శ్రీ కల్వల నరేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి సేవాభావంతో మరెందరో దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యు. సునీల్ కుమార్, ఎం. సుధాకర్, శ్రావణి, శ్వేత, గ్రామ ఉప సర్పంచ్ శ్రీ. ఎలగందుల. నవీన్, కల్వల.నరేష్, చంద్రగిరి. సుధాకర్ వట్టిపల్లి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా తనిఖీలు చేసిన అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

- **జనంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్, ఏరియా హాస్పిటల్, ఎంపీడీవో కార్యాలయం.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 31:**

అడిషనల్ కలెక్టర్,భాస్కర్ రావు (స్థానిక సంస్థ లు,) రామన్నపేట మండలం లో, ఆకస్మికంగా పర్యటన చేసి, జనంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్ ను, ఏరియా హాస్పిటల్, ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసినారు, జనంపల్లి లో కోతుల సమస్య లేకుండా, సోలార్ ఫెన్సింగ్ మరమ్మత్తు, ఎస్టిమేషన్ వేయాలి. అని ఏ ఈ పంచాయతీ రాజ్ ని, నీటి సమస్య లేకుండా చూడాలి. అని, ఏ ఈ మిషన్ భగీరథ ని, ఆదేశించారు.





పక్కన రైతు భూమి లో పెరిగిన చెట్టు ను, తొలగించాలి. అని కార్యదర్శి ని ఆదేశించారు. ఏరియా హాస్పిటల్ లో సూపరింటెండెంట్ ఎక్కడి కెల్లారు, అని పై అధికారులకు తెలియ చేసినారు. ఎంపీడీఓ ఆవుల రాములు, ఏ ఈ లు ఆశిష్ రాఘవ, సందీప్, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, అయ్యప్ప రెడ్డి వెంట వున్నారు.

# జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో 6, 7, 8 తరగతుల ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 31:**

మండలం జనంపల్లి గ్రామంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను 6వ, 7వ, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. నాగమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జనంపల్లి లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనాఫైడ్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జత చేయాలని సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఆగస్టు 5వ తేదీ (బుధవారం) ఉదయం 10 గంటలకు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె. నాగమ్మ విజ్ఞప్తి చేశారు.

# ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

● జహీరాబాద్‌లో బీజేవైఎం సంతకాల సేకరణ...

**జహీరాబాద్ వెలుతురు జూలై 31:**



జహీరాబాద్ పట్టణంలోని వశిష్ఠ, జాగృతి డిగ్రీ కళాశాలల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ, సంతకాల సేకరణ చేపట్టారు. విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆదేశాలతో, జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్ పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ సోమ అనిల్, కో-కన్వీనర్ నరేష్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, సురేష్ పూరి, టేకూరి వెంకట్, మహేష్, శ్రీకాంత్, సంగారెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాలు వెంటనే సమర్పించండి

● కాంగ్రెస్ సీనియర్ నేత మహ్మద్ అయూబ్...

**జహీరాబాద్ వెలుతురు జూలై 31:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఓటర్లందరికీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ అయూబ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఎవరైనా తమ ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించకపోతే, వెంటనే సంబంధిత డీఎల్ఓకు అందజేయాలని కోరారు. ఓటర్ల జాబితాలో తమ పేరు సక్రమంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ఈ విషయాన్ని గమనించి, ఆలస్యం చేయకుండా తమ ఎస్ఐఆర్ ఫారాన్ని సంబంధిత అధికారులకు అందజేయాలని మహ్మద్ అయూబ్ విజ్ఞప్తి చేశారు.

# ఔరంగానగర్‌లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



● పౌర హక్కులపై అవగాహన కల్పించిన అధికారులు...

**జహీరాబాద్ వెలుతురు జూలై 31:**

సంగారెడ్డి జిల్లా మొగడం పల్లి మండలం ఔరంగానగర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్, ప్రత్యేక అధికారి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని ప్రజలకు వివరించారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సోదరభావంతో జీవించాలని సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించాలని, శుభ్రమైన నీటిని వినియోగించాలని, వర్షాలు, తుఫాను పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



● నగర సౌందర్యంతో పాటు రహదారి భద్రతకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలు దోహదం చేస్తాయి – మేయర్

**కరీంనగర్ వెలుతురు జూలై 31:**

కరీంనగర్ నగరంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆధునిక లైటింగ్ వ్యవస్థను పరిశీలించిన మేయర్, నగరంలో ప్రధాన కూడళ్లను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ, నగర సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలను దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన పట్టణ వాతావరణాన్ని కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, నందకుమార్, నాయకులు గాజ శివరాం, ఎండి ముజీబ్, తనకు సాయి కృష్ణ, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి, కైలాస నవీన్, కొడిత్యాల సురేష్ పాల్గొన్నారు.

# ఊరు కాసే తల్లి ఉరిమి చూడంగా.. బురద రోడ్లల్లో బోనం ఎట్ల తీయాలి?

● బోనాల పండుగకు ఒక్కరోజే సమయం...

● రోడ్డు దుస్థితిపై జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.రాములు ఆగ్రహం...

**జహీరాబాద్ వెలుతురు, జూలై 31:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని హమాలి కాలనీలో ఆదివారం పెద్దమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించనున్న బోనాల పండుగకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.రాములు డిమాండ్ చేశారు. శాంతినగర్, ఐడీఎస్ఎంటీ కాలనీ, హమాలి కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాల కారణంగా రోడ్డు మొత్తం బురదమయమై, పక్కనే మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు బురద రోడ్డుపై జారి పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం పురపాలక సంఘాలకు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నప్పటికీ జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కాలనీలో రోడ్ల పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిస్థితులు ఇలా ఉండటం శోచనీయమన్నారు.పండుగకు ఒక్కరోజు మాత్రమే సమయం ఉన్నందున మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై మొరం లేదా సన్నటి కంకర వేసి రాకపోకలకు అనుకూలంగా మార్చాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను నిర్వహించేలా అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని పి.రాములు కోరారు.





# 22వ డివిజన్‌లో మహాశక్తి స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

● ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ వినియోగాన్ని ప్రోత్సహించాలి – మేయర్

**కరీంనగర్ వెలుతురు జూలై 31:**



కరీంనగర్ నగరంలోని 22వ డివిజన్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మహాశక్తి స్టీల్ బ్యాంక్ ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, అందువల్ల ప్రజలు ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ పాత్రలను వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో పర్యావరణహిత జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు మహాశక్తి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.22వ డివిజన్‌లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ పాత్రల వినియోగాన్ని పూర్తిగా నివారించే ఉద్దేశంతో 1000 స్టీల్ ప్లేట్లు, 200 స్టీల్ గ్లాసులతో కూడిన స్టీల్ బ్యాంక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ స్టీల్ పాత్రలను డివిజన్‌లోని ప్రజలకు శుభకార్యాల సందర్భాల్లో ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజల్లో అవగాహన పెంచి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని మేయర్ అన్నారు. నగరంలో స్వచ్ఛతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి, బొడ్ల కృష్ణ, పెద్ది శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, శ్రీకాంత్, వేణుగోపాల్, రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, కొండలరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, రవి, సంతోష్ రెడ్డి, మధు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. విద్యార్థుల భద్రతపై అధికారుల ప్రత్యేక నిఘా

● దిగ్వాల్‌లోని MJPT, MPPS పాఠశాలలను సందర్శించిన MEO మహమ్మద్ జాకిర్ హుస్సేన్...

**జహీరాబాద్ వెలుతురు, జూలై 31:**

సంగారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోహీర్ మండల విద్యాధికారి మహమ్మద్ జాకిర్ హుస్సేన్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు అత్యవసర సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పాఠశాలల్లో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శిథిలావస్థలో ఉన్న, పాడైపోయిన లేదా అసురక్షిత తరగతి గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టవద్దని ఎంఈఓ స్పష్టం చేశారు. అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత తరగతి గదులకు లేదా భద్రమైన ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో నీరు నిలిచిన ప్రాంతాలు, మురుగు కాలువలు, గుంతలు, పొంగిపొర్లుతున్న వాగులు, ఇతర ప్రమాదకర ప్రాంతాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

**పాఠశాల భవనాలపై ప్రత్యేక నిఘా:**

భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాల భవనాలు, గోడలు, పైకప్పులను నిశితంగా పరిశీలించాలని సూచించారు. పైకప్పులపై నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయడంతో పాటు, ఏదైనా అసురక్షిత పరిస్థితి గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. పాఠశాల ప్రారంభం నుంచి ముగిసే వరకు విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

**దిగ్వాల్ పాఠశాలల్లో పరిశీలన:**

ఇదిలా ఉండగా, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు తీసుకుంటున్న ముందస్తు చర్యలను పరిశీలించేందుకు అధికారులు శుక్రవారం దిగ్వాల్‌లోని MJPT, MPPS పాఠశాలలను సందర్శించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, పరిసర ప్రాంతాలను పరిశీలించి, వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.



ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని, అవసరమైన సహాయం కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాల పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి సురక్షితంగా ఉండేలా పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని ఎంఈఓ మహమ్మద్ జాకిర్ హుస్సేన్ ఆదేశించారు.

# మానేరు తీరంలోని ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

● తాగునీటి సరఫరాలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

● అధికారులకు మేయర్ ఆదేశాలు

**కరీంనగర్ వెలుతురు జూలై 31:**





కరీంనగర్ నగరంలోని మానేరు తీరంలో ఉన్న ఫిల్టర్ బెడ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి శుద్ధి ప్రక్రియ, ఫిల్టర్ బెడ్ నిర్వహణ, యంత్రాల పనితీరు, నీటి నిల్వలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడం నగరపాలక సంస్థ ప్రధాన బాధ్యత అని అన్నారు. తాగునీటి శుద్ధి ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, నీటి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఫిల్టర్ బెడ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు మరియు నిర్వహణ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మేయర్ స్పష్టం చేశారు.మేయర్ వెంట DE దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీరింగ్ మరియు వాటర్ సప్లై విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**కరీంనగర్ వెలుతురు జూలై 31:**

టీఎన్జీవోఎస్ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం) ఆహ్వానం మేరకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు టీఎన్జీవోఎస్ జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ నాయకులు, సభ్యులు మేయర్ గారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.నగరాభివృద్ధికి మేయర్ కొలగాని శ్రీనివాస్ చేస్తున్న సేవలను టీఎన్జీవోఎస్ నాయకులు అభినందించారు. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అంశాల్లో మేయర్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, టీఎన్జీవోఎస్ సభ్యులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, కిరణ్, అభేందర్ సింగ్, సందీప్



రాజేష్, రఘుతం రెడ్డి, అమరేందర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, మామిడి రమేష్, మరియు కరీంనగర్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్



**సైబరాబాద్ వెలుతురు జూలై 31:**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో, 2026 జూలై 31వ తేదీన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన ఏడుగురు (07) పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.యం. రమేష్, ఐపీఎస్ గారు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవ, నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచర అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ఆత్మీయంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) శ్రీమతి టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ శ్రీ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్ డీసీపీ శ్రీమతి కె. పుష్ప, డీసీపీ (కార్ హెడ్‌క్వార్టర్స్) శ్రీ పి. సంజీవ్, ఏడీసీపీ శ్రీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) శ్రీ వెంకట్ రెడ్డి, ఏఓ (అడ్మిన్) శ్రీమతి వై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, కో–ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీ జి. మల్లేశం తదితరులు పాల్గొని విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**విరమణ పొందిన పోలీస్ అధికారుల వివరాలు**

| క్రమ సంఖ్య | హోదా & జనరల్ నెం. | అధికారి పేరు | విధులు నిర్వహించిన స్థలం |
|---|---|---|---|
| 1 | ఎస్ఐ-581 | ఆర్. కిషన్ సింగ్ | మొయినాబాద్ పోలీస్ స్టేషన్ |
| 2 | ఎస్ఐ-1556 | ఎల్. రాజేశ్వర్ | షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ |
| 3 | ఆర్ఎస్ఐ-6752 | మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్ | సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ |
| 4 | ఆర్ఎస్ఐ-6753 | మహమ్మద్ మక్సూద్ ఘోరీ | సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ |
| 5 | ఆర్ఎస్ఐ-6756 | మహమ్మద్ అబ్దుల్ జలీల్ | సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ |
| 6 | ఎస్ఐ-2226 | మహమ్మద్ నూర్ ఉద్దీన్ | ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఆర్జీఐఏ |
| 7 | హెచ్‌సీ-2602 | గెనుగుల రమేష్ | రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ |

# ఒక బీసీ మహిళ జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌గా ఉండడాన్ని కొందరు ఓర్వలేక పోతున్నారు





- **ప్రొఫెసర్ ఎ.జయలక్ష్మిని తొలగించే ప్రయత్నం జరిగితే జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని అవమానించినట్లే**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఉన్నత విద్యావంతురాలు బీసీ మహిళ అయిన ఎ.జయలక్ష్మి ని లక్ష్యంగా చేసుకుని ఒక బీసీ మహిళ అత్యున్నత పదవి చేపడితే కొంతమంది ఓర్వలేక ఆమెను పదవి నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా పదవి బాధ్యతలు నిర్వర్తించడమే ఆమెకు శాపంగా మారిందన్నారు.ఆమె రిజిస్ట్రార్‌గా నియమితులై విధులు నిర్వహిస్తున్న సందర్భంలో నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తుందని చట్టబద్ధంగా, పారదర్శకంగా,సంబంధిత నిబంధనలకు అనుగుణంగా పనిచేయడమే ఆమెకు శాపమైందన్నారు.బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని ఆమెను తొలగించే ప్రయత్నం చేస్తే జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను అవమానించినట్లే అవుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

# "ఉద్యోగానికే విరమణ, ప్రజా సేవకు కాదు"



- **పదవి విరమణ పొందిన మున్సిపల్ స్పెషల్ కమిషనర్ డాక్టర్ తిపర్తి యాదయ్యా, డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి గారీని సన్మానించిన ఎంబి కృష్ణ యాదవ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

గ్రేటర్ మున్సిపల్ స్పెషల్ కమిషనర్ డాక్టర్ తిపర్తి యాదయ్యా, డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి గారు పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛముల్తో శాలువాతో సన్మానించారు. డాక్టర్ తిపర్తి యాదయ్యా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో, దళిత ఉద్యమాలలో, తెలంగాణ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలలో తెలంగాణ విద్యవంతుల వేదిక జనరల్ సెక్రటరీ గాను, మున్సిపల్ ఎంపాయిస్ జె.ఎ.సి చైర్మన్ గాను బహు దీర్ఘకాలం తన వృత్తిలోను సామాజిక సేవలోనూ, ప్రభుత్వ సేవలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సామాజిక దృక్పథలో పుస్తకాలను రాసి ప్రచురించిన విషయాన్ని ప్రస్ఫుటిస్తూ వారిని అభినందిస్తూ విధి నిర్వహణలో పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని కోరారు.. ఇట్టి కార్యక్రమంలో టి.జి.వో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేడి రమేష్, టి.జి వో. హైదరాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి డాక్టర్ క్రొత్త విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు ను కల్పించిన ట్రాఫిక్ పోలీసులు

**బషీర్ బాగ్ వెలుతురు 31 జులై :**





నగరం లోని యువత రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలు నడుపుతూ..అనేక రోడ్డు ప్రమాదాలకు గురైతున్నారని సుల్తాబాజార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇమ్మనియెల్ పేర్కొన్నారు. నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్రైవ్, అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా హైద్రాబాద్, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పరిధిలో, నారాయనగూడా లోని కేశవ్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో తన సిబ్బందితో కలసి 200వందల మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ ఇమ్మనియెల్ మాట్లాడుతూ... పాఠశాలల నుండే విద్యార్థులకు రోడ్డు భద్రత పై తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించవలిన అవసరం ఎంతైనా ఉన్నదని,దీనిపై తల్లిదండ్రులు కృషిచేయాలని కోరారు.భవిష్యత్ లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత పడతారని అన్నారు.ఈనాటి యువతే రేపటి బావితరాలకి పునాదులన్నారు.ఈకార్యక్రమంలో గోశామహల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షకీర్ అలీ,గోశామహల్ టాఫిక్ ట్రెనింగ్ ఇన్స్పెక్టర్ సిద్దార్థ నాయక్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్ క్యాంప్ కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష

- **ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**
- **అర్హులైన ఓటర్ల ఓటు హక్కును కాపాడాలని సూచన**
- **బూత్ స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని పిలుపు**
- **మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సహా పలువురు హాజరు**
- **42 మంది బూత్ లెవెల్ ఏజెంట్లు సమావేశంలో పాల్గొన్నారు**
- **కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రతినిధులు పాల్గొని చర్చించారు**





**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ తన క్యాంప్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారి ఓటు హక్కును కాపాడాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేసేలా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, అశోక్, రాజేంద్రప్రసాద్, మహేష్‌తో పాటు 42 మంది బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# 42 ఏళ్ల సేవకు ఘన నివాళి

- **విధులకు వీడ్కోలు పలికిన సయ్యద్ అమీర్ అలీ**

**ఖమ్మం వెలుతురు జూలై 31:**

ప్రజాసేవనే పరమావధిగా భావించి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, ధైర్యసాహసాలతో సేవలందించిన సయ్యద్ అమీర్ అలీ అధికారికంగా పదవీ విరమణ పొందారు.సేవా కాలమంతా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన ఆయన తన విధులను అంకితభావంతో నిర్వహించి సహచరుల ప్రశంసలు, ప్రజల అభిమానాన్ని పొందారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందుకుని తన సేవలను మరింత గౌరవప్రదంగా నిలిపారు.ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సయ్యద్ అమీర్ అలీకి ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఆయన సేవలను కొనియాడారు."ఒక యూనిఫాం ఈ రోజు విశ్రాంతి తీసుకుంటోంది... కానీ ఆ యూనిఫాంలో నిలిచిన నిజాయితీ, ధైర్యం, కర్తవ్యనిష్ఠ, ప్రజాసేవ చరిత్రగా చిరకాలం నిలిచిపోతాయి. 42 ఏళ్ల అంకిత జీవితానికి హృదయపూర్వక సెల్యూట్" అంటూ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ కోరుకున్నారు.

పాల్గొన్నవారు
ధర్మపత్ని సలీమా సయ్యద్,
కుమారుడు సయ్యద్ టిప్పు సుల్తాన్, కుమార్తెలు
సయ్యద్ రాజియా సుల్తానా, హుమేరా మొహమ్మద్,
అల్లుళ్లు
సయ్యద్ అహ్మద్ బాషా,
మొహమ్మద్ అబ్దుల్ ఘనీ,
కోడలు తాహిరా సుల్తాన్
మనవలు – మనవరాళ్లు
రుమైజా ఫాతిమా
అబ్దుల్ ముకీత్
ఉజైర్ అహ్మద్
ఎరమ్ ఘనీ
ఒమర్ ఫర్హాన్
అర్యా ఫాతిమా



# ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న జాతీయ ఓబీసీ మహాసభలు విజయవంతం చేయాలి

- **ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చండూరు వెలుతురు జూలై 31:**



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అనంత చంద్రశేఖర్ గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దోతీ సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ వైస్ చైర్మన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, కార్తీక్ వీరమల్ల మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు

**మా ప్రధాన డిమాండ్లు:**

దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీ కుల గణనను తప్పనిసరిగా చేపట్టాలి.

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలి.

జనాభా నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి.

పార్లమెంట్, అసెంబ్లీలు మరియు ఇతర చట్టసభల్లో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలి.

ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగబద్ధమైన అవకాశాల కోసం జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లాలోని విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు బీసీ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, బలపరాజు రామలింగం, ముక్కల వెంకన్న ,జిల్లా ధనమా శ్రీనివాస్,కో ఆప్షన్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, వివిధ పార్టీ నాయకులు దోతీ వెంకన్న , అందరిక పరమేష్, రామకృష్ణ , బోడ కిరణ్ , తోటి చంద్రశేఖర్ , మారగోని శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో 75% స్థానిక ఆదివాసుల రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రి సీతక్క గారికి వినతి



**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

ఏజెన్సీ ప్రాంతాల్లో G.O. Ms. No. 49 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియా పోలీస్ స్టేషన్లలో సివిల్ కానిస్టేబుల్ పోస్టులలో 75% ఉద్యోగాలను స్థానిక ఆదివాసులకు కేటాయించాల్సి ఉండగా, ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (TSLPRB) విడుదల చేసిన 2026 పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను స్పష్టంగా పొందు పరచకపోవడం పట్ల ఆదివాసి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగి సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన TSLPRB 2018,2022, నోటిఫికేషన్ లలో కూడా తెలంగాణ రాష్ట్ర గెజిట్ లో జీఓ నంబర్:49 ను, క్లియర్ గా షెడ్యూల్ ఏరియా ను పొందపరచటం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రంలో, గతంలో అమలులో ఉన్న విధంగానే ఆదిలాబాద్, కొమురం భీమ్–ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు తదితర షెడ్యూల్డ్ ఏరియా పోలీస్ స్టేషన్లలో స్థానిక ఆదివాసులకు 75% రిజర్వేషన్‌ను స్పష్టంగా నోటిఫికేషన్‌లో పేర్కొని అమలు చేయాలని కోరారు. ఈ నిబంధన అమలు కాకపోతే ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ యువతకు ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు వివరించారు.మంత్రి సీతక్క గారు వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రొఫెసర్ చిడెం కిషోర్ కుమార్ గారు, అడ్వకేట్ బట్టా వెంకటేశ్వర్లు గారు, తోలెం కళ్యాణ్, కొమరం మనోజ్ కుమార్, కబ్బాక్ ఆకాశ్ తదితర ఆదివాసి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 31:**

తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి తల్లి శ్రీమతి పట్నం రుక్కమ్మ గారు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా దివంగత రుక్కమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మహేష్ కుమార్ గౌడ్, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సాట్ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి కూడా పాల్గొని దివంగత రుక్కమ్మ గారి చిత్రపటానికి నివాళులర్పించారు.

# తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు

- అమెరికాలోని వైనరీని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వైనరీల ఏర్పాటుకు అవకాశం
- ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం.. స్థానికంగా ఉపాధి అవకాశాలు



**హైదరాబాద్, వెలుతురు జూలై 31:**

తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని మంత్రి సందర్శించారు. సెల్లార్ టూర్‌లో పాల్గొని వైనరీ నిర్వహణ, వైన్ తయారీ ప్రక్రియను అధ్యయనం చేశారు.అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని అష్‌బర్న్‌లో ఉన్న ఓ వైనరీని మంత్రి సందర్శించి, అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను అధ్యయనం చేశారు. వైనరీ ప్రతినిధులతో మాట్లాడి ద్రాక్ష సాగు, వైన్ తయారీకి అనువైన రకాలు, ప్రాసెసింగ్, ఫెర్మెంటేషన్, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, హాస్పిటాలిటీ, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులను కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు.హైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, ద్రాక్ష సాగుకు అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి నమూనాలను అధ్యయనం చేసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.వైన్ టూరిజం ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ పర్యాటక విధానం 2025–30లో భాగంగా రాష్ట్రంలో వినూత్న పర్యాటక ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణ టూరిజం కాన్‌క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పంద ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌థ్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ కూడా ఉందన్నారు. ఇందులో ద్రాక్ష సాగు, వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడంతో పాటు సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే 'గ్రేప్ స్టాంపింగ్' అనుభూతిని కూడా పొందవచ్చన్నారు.అంతర్జాతీయంగా విజయవంతమైన నమూనాలు, అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసి, నిబంధనలకు అనుగుణంగా ద్రాక్ష తోటలు, వైనరీలు, హాస్పిటాలిటీ, స్థానిక వంటకాలను అనుసంధానిస్తూ తెలంగాణకు అనువైన వైన్ టూరిజం నమూనాను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.మంత్రి వెంట ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఉన్నారు.

# నేడే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొందాం మన సమస్యలను పరిష్కరించుకుందాం

**యాదాద్రి జిల్లా వెలుతురు జూలై 31:**



తపస్ యాదాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపాక ఉమా ఇరుగు యాదగిరి నేడు శనివారం ఇందిరా పార్క్ వద్ద జరిగే తపస్ మహా ధర్నాను విజయవంతం చేయాలని తపస్ యాదాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమా ఇరుగు యాదగిరి లు జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం నాడు మీడియా తో మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ధర్నా చౌక్ ఇందిరా పార్క్ వద్ద తపస్ చేస్తున్న ధర్నా లో మనం అధిక సంఖ్యలో కదలివచ్చి పాల్గొంటే ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల ప్రధాన సమస్యలైనా పిఆర్సి అమలు, పెండింగ్ డిఎ ల విడుదల, 2003 డి ఎస్ సి టీచర్లకు OPS అమలు, మానిఫెస్ట్ లో ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి, పెండింగ్ బిల్లుల మంజూరు, SSA ఉద్యోగులు మరియు కేజీబీవీ టీచర్లకు 29 రోజుల సమ్మె కాలపు వేతనం చెల్లించి, కనీస వేతన స్కేలును అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం జీవో నెంబర్ 25 ను సవరించాలి, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దును అమలు చేయాలని, అన్నీ గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని, విద్యా శాఖలో 190 జీవోను అమలు చేసి 317 బాధితులకు తాత్కాలిక ఉపశమనం కలిగించాలని, 2008 కాంట్రాక్టు టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, టెట్ అర్హత మార్కులను అందరు టీచర్లకు 40% గా ఏం చేయాలని మరియు విద్యా సంస్థలకు సంవత్సరం ప్రారంభంలోనే నిధులు మంజూరు చేయాలని వంటి అనేక విద్యారంగా, ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తపస్ చేస్తున్న ధర్నా లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# ఆగస్టు 2న "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్

- సంకల్ప్ అభియాన్" నిర్వహించనున్న MY Bharat తెలంగాణ
- దేశవ్యాప్తంగా 10,000కు పైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణ

**హైదరాబాద్, వెలుతురు 31 జూలై 2026:**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని MY Bharat తెలంగాణ, 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశం లక్ష్యంగా 2026 ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ – సంకల్ప్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డి జిల్లాలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలు కలిసి "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయనున్నారు.ఈ కార్యక్రమం కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా యువతతో వర్చువల్‌గా సంభాషించి, 10,000కు పైగా కేంద్రాల్లో ఒక కోటి మందికి పైగా యువతతో "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయించనున్నారు.తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు, వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, NSS, NCC, యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలతో MY Bharat తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది.ఈ సందర్భంగా శ్రీ చి. అన్వేష్, స్టేట్ డైరెక్టర్, MY Bharat తెలంగాణ మాట్లాడుతూ, "'నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్' కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమం.

ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరుతున్నాం. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనకు మనమందరం కలిసి ముందుకు సాగుదాం." అని పేర్కొన్నారు.

# చర్లపల్లి మేధా సర్వో డ్రైవ్స్ సంస్థలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్





**చర్లపల్లి వెలుతురు జూలై 31:**

పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ పేర్కొన్నారు. ఐడిఏ చర్లపల్లి ఫేజ్–2 లోని 'ఎం/ఎస్ మేధా సర్వో డ్రైవ్స్ లిమిటెడ్' ప్రాంగణంలో పరిశ్రమల శాఖ మరియు ఫ్యాక్టరీల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత కోసం పరిశ్రమల యాజమాన్యాలు కూడా సామాజిక బాధ్యతగా (CSR) వనమహోత్సవం లాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి. వినయ్ కుమార్ – జాయింట్ డైరెక్టర్ & జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ, మనోహర్ రెడ్డి – డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, శ్రీవిద్య – ఫ్యాక్టరీల శాఖ ప్రతినిధి, రఘునాథ్ – డిప్యూటీ డైరెక్టర్, పరిశ్రమల శాఖ, వీరితో పాటు మేధా సర్వో డ్రైవ్స్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేషన్‌కార్డు ఈకేవైసీకి మరో నెల గడువు

- ఆగస్టు 31 వరకు అవకాశం
- ఇవాళతో ముగియాల్సిన గడువును మరో నెల పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆగస్టు 31 వరకు ఈ-కేవైసీ పూర్తి చేసుకునే వెసులుబాటు
- ఈ-కేవైసీ లేకుంటే రేషన్ పంపిణీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం
- కార్డుదారుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం
- ఆగస్టు 1 నుంచి 31 వరకు మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ

**లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని సూచన**



**హైదరాబాద్, వెలుతురు, జూలై 31:**

రేషన్‌కార్డు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఇవాళతో ముగియాల్సిన ఈ-కేవైసీ గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ ఆగస్టు 31 వరకు అవకాశం కల్పించింది. ఈ-కేవైసీ పూర్తికాకపోతే నిత్యావసర సరుకుల పంపిణీలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.పౌరసరఫరాల శాఖ ప్రకారం, ఇప్పటివరకు ఈ-కేవైసీ చేయని రేషన్‌కార్డు లబ్ధిదారులు ఆగస్టు 31లోగా ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచించారు.ఇదిలా ఉండగా, ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు మూడు నెలలకు సంబంధించిన రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో లబ్ధిదారులు తమ ఈ-కేవైసీని త్వరగా పూర్తి చేసుకుని రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# పాకిస్థాన్‌లో ఘోర విపత్తు

- బలూచిస్థాన్ బొగ్గు గని పేలుడు
- 32 మంది కార్మికులు మృతి
- 10 మందికి పైగా గల్లంతు
- మీథేన్ వాయువు పెరిగి ప్రమాదం
- రెండు గనులు ధ్వంసం
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు



**ఇస్లామాబాద్,వెలుతురు, జూలై 31:**

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో అత్యంత ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఒక బొగ్గు గనిలో భారీ స్థాయిలో పేలుడు సంభవించడంతో 32 మంది కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరొక 10 మంది కార్మికులు గని లోపల తీవ్రమైన పరిస్థితుల్లో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి లోపల ఉన్న వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. గనిలో ప్రమాదకర రీతిలో మీథేన్ వాయువు పేరుకుపోవడం వల్లే ఈ భారీ పేలుడు జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

ఈ ఘోర ఘటన క్వెట్టా నగర శివారు ప్రాంతంలో ఉన్న బొగ్గు గనిలో గురువారం రాత్రి వేళ సంభవించింది. గని లోపల మీథేన్ వాయువు మోతాదుకు మించి పేరుకుపోవడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి రెండు గనులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రెస్క్యూ సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తొలుత ఏడుగురి మృతదేహాలను వెలికితీయగా, ఆ తర్వాత నిర్వహించిన గాలింపులో మరో 25 మృతదేహాలు లభ్యమయ్యాయి. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. లోపల ఆక్సిజన్ స్థాయిలు దారుణంగా పడిపోవడంతో చిక్కుకున్న వారు సజీవంగా బయటపడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని మైన్స్ ఇన్‌స్పెక్టర్ ఘనీ బలూచ్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రమాదంపై బలూచిస్థాన్ గనులు, ఖనిజాల శాఖ మంత్రి షోయబ్ నోషెర్వానీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ. 5 లక్షలు (పాకిస్థాన్ కరెన్సీ) పరిహారం అందిస్తామని ప్రకటించారు. ప్రమాదానికి గల అసలు కారణాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని, గనుల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షిస్తామని హామీ ఇచ్చారు.

అయితే, భద్రతా నిబంధనలను బొగ్గు గని యాజమాన్యం పూర్తిగా గాలికి వదిలేయడం వల్లే ఈ ఘోరం జరిగిందని పాకిస్థాన్ సెంట్రల్ మైన్స్ లేబర్ ఫెడరేషన్ తీవ్రంగా ఆరోపించింది. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బలూచిస్థాన్‌లోని గనుల్లో సరైన వెంటిలేషన్, గ్యాస్ పర్యవేక్షణ పరికరాలు లేకపోవడంతో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, పేదరికం కారణంగా కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని వాపోయారు.

ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లోని లాహోర్ నగరంలో కుండపోత వర్షాల కారణంగా మరో ఘోర ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి ఒక మూడంతస్తుల పాత భవనం ఒక్కసారిగా కూలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. భవనం కూలిపోయే సమయంలో ఆ కుటుంబం ఇంట్లో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండటం గమనార్హం. శిథిలాల నుంచి మరో ఆరుగురిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

# శ్రీశైలం జలాశయానికి ఉద్ధృతంగా వరద

- చిగురిస్తున్న ఆయకట్టు రైతాంగ ఆశలు
- కృష్ణా నది ఎగువన భారీ వర్షాలు
- శ్రీశైలానికి నీటి ప్రవాహంతో కదలిక
- క్రమంగా నిండుతున్న ప్రాజెక్టు సామర్థ్యం
- ఒకటిన్నర రోజులోనే 4.67 టీఎంసీల చేరిక
- స్పిల్‌వే, విద్యుత్ కేంద్రాల నుంచి ప్రవాహాలు
- మరో మూడు రోజులు ప్రవాహం కొనసాగే అవకాశం



**శ్రీశైలం, వెలుతురు, జూలై 31:**

కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రసిద్ధ శ్రీశైలం జలాశయానికి చాలా రోజుల తర్వాత భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రధానంగా జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలానికి ప్రస్తుతం 1,05,709 క్యూసెక్కుల మేర వరద నీరు నమోదు అవుతోంది. ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటుండటంతో ఆయకట్టు పరిధిలోని రైతాంగం రాబోయే పంటల సాగుపై ఆశలు పెంచుకుంటోంది.శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ఉద్ధృతంగా వస్తున్న ప్రవాహాల వల్ల ప్రస్తుతం నీటిమట్టం 830.70 అడుగులకు చేరుకుంది. అలాగే ఈ జలాశయం యొక్క మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 50.26 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో ఇదే రీతిలో కొనసాగితే నీటి నిల్వలు మరిన్ని అడుగులు పెరిగే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.గత కొన్ని రోజులుగా నీటి రాక లేక వెలవెలబోయిన జలాశయంలోకి కేవలం ఒకటిన్నర రోజు వ్యవధిలోనే గణనీయంగా నీరు వచ్చి చేరింది. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో 42.148 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 46.8234 టీఎంసీలకు పెరిగింది. అనతి కాలంలోనే 4.67 టీఎంసీల నీరు డ్యామ్‌లోకి చేరడంతో అన్నదాతల ముఖాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.గురువారం సాయంత్రం లెక్కల ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టులోకి మొత్తం 85,421 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఇందులో జూరాల జలవిద్యుత్ కేంద్రం పవర్‌హౌస్ ద్వారా 38,225 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్ల ద్వారా 47,196 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం వైపు వదులుతున్నారు. గురువారం రాత్రి సమయానికి ఈ ప్రవాహం మరింతగా పుంజుకుని 1.09 లక్షల క్యూసెక్కులకు చేరడంతో నదీ పరివాహకం హోరెత్తుతోంది.ప్రస్తుతం వస్తున్న ప్రవాహం మరో మూడు రోజుల పాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన రాబోయే మూడు రోజుల్లో శ్రీశైలం జలాశయంలోకి అదనంగా సుమారు 25 టీఎంసీల నీరు వచ్చి చేరే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది గనుక నిజమైతే శ్రీశైలం నీటిమట్టం మరింత వేగంగా పెరిగి నీటి కొరత పూర్తిగా తీరే మార్గం సుగమమవుతుంది.మరోవైపు ఎగువ నుంచి వస్తున్న నీటితో జూరాల జలాశయం నిండుకుండను తలపిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణా జలాలను దిగువకు విడుదల చేస్తుండటంతో జూరాల వద్ద నీటిమట్టం గంటగంటకూ పెరుగుతోంది. జూరాలకు 80,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో, విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 47,000 క్యూసెక్కులను వదులుతున్నారు.

అంతేకాకుండా శ్రీశైలానికి నీటిని పంపేందుకు జూరాల వద్ద 10 గేట్లను ఎత్తివేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జూరాల స్థానిక పరివాహక ప్రాంతాల నుంచి కూడా ప్రవాహాలు తోడవుతున్నాయి. జూరాల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఇందులో 4.657 టీఎంసీల నీరు ఉంది. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి నిరంతరంగా నీటిని వదులుతుండటంతో కృష్ణా నదీ పరివాహక ప్రాంతమంతా జలకళతో సంతరించుకుంది.కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు వేగంగా నిండుతుండటంతో రాయలసీమ, కోస్తాంధ్రలోని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేయడానికి, పంటలు సాగు చేయడానికి నీటి విడుదలపై ఆశలు చిగురిస్తున్నాయి. తాగునీటి, సాగునీటి అవసరాలకు నీటి కొరత తీరుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం మరియు నీటిపారుదల శాఖ అధికారులు కూడా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# ఇప్పుడు ప్రశ్నలు కాదు, పరిష్కారాలే లక్ష్యం

- నీట్ పేపర్ లీక్‌పై మౌనం వీడిన రాఘవ్ చద్దా
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా
- ప్రతిపక్షంలో ప్రశ్నించానని, ఇప్పుడు పరిష్కారాలు చూపడం తన బాధ్యత అని వ్యాఖ్య
- విద్యార్థుల ఆవేదన సమంజసమేనని స్పష్టం
- పేపర్ లీక్‌లను రాజకీయ కోణంలో కాకుండా వ్యవస్థ సమస్యగా చూడాలని సూచన
- భవిష్యత్‌లో కంప్యూటర్ ఆధారిత నీట్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ, వెలుతురు, జూలై 31:**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఇంతకాలం మౌనం పాటించడంపై తొలిసారిగా బీజేపీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా స్పందించారు. పార్లమెంట్‌లో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడుతూ.. తాను ఇంతకాలం మీడియా కోసం వ్యాఖ్యలు చేయలేదని, సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు వేచి చూశానని చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం తన బాధ్యత కాగా, ఇప్పుడు అధికార పక్షంలో ఉండటంతో పరిష్కారాలు అందించడం తన బాధ్యతగా మారిందని పేర్కొన్నారు.పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. "నీట్ పేపర్ లీక్‌పై ఎందుకు మాట్లాడలేదని చాలామంది నన్ను ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను నిజాయితీగా లేవనెత్తాను. ఇప్పుడు అధికార పక్షంలో ఉన్నందున ప్రశ్నలు అడగడం కాదు, పరిష్కారాలు చూపించడమే నా బాధ్యత" అని చద్దా అన్నారు. కెమెరాల ముందు మాట్లాడి వార్తల్లో నిలవడం తన లక్ష్యం కాదని, ఫలితం రావడమే ముఖ్యమని చెప్పారు.నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆవేదన పూర్తిగా సమంజసమేనని చద్దా పేర్కొన్నారు. ఒక విద్యార్థికి నీట్ పరీక్ష కుటుంబ భవిష్యత్తును మార్చే అవకాశం అని, అందుకోసం వారు కోటా, ఢిల్లీ వంటి నగరాలకు వెళ్లి సంవత్సరాల పాటు కష్టపడతారని అన్నారు. తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ కోచింగ్‌కు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. "మీ కోపం, మీ బాధ, మీ ఆవేదన అన్నీ సమంజసమే" అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.విద్యార్థుల ఆందోళనను ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్వీకరించారని, సంరక్షకుడిలా స్పందించి పరీక్షా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారని చద్దా తెలిపారు. దేశంలో తొలిసారిగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు సమగ్ర చట్టపరమైన వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. నీట్ పేపర్ లీక్ కేసులో కేవలం 75 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని వెల్లడించారు.భవిష్యత్‌లో నీట్ పరీక్షలను ఓఎంఆర్ షీట్ల ద్వారా కాకుండా పూర్తిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నట్లు చద్దా ప్రకటించారు. దీంతో పేపర్ లీక్‌లకు పెద్దఎత్తున అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు.పేపర్ లీక్‌లను రాజకీయ కోణంలో చూడకూడదని, అది దేశవ్యాప్తంగా ఉన్న దీర్ఘకాలిక సమస్య అని చద్దా అన్నారు. ఏ రాష్ట్రంలో జరిగినా, ఏ పార్టీ అధికారంలో ఉన్నా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రాజకీయాల కంటే జవాబుదారీతనం, నైతికత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్, తన మాజీ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా చద్దా విమర్శలు చేశారు. పంజాబ్‌లో ఫార్మసీ ఆఫీసర్ నియామక పరీక్షలో బ్లూటూత్ పరికరాల ద్వారా అక్రమాలకు పాల్పడిన ఘటనను ప్రస్తావిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అలాగే కర్ణాటకలో జరిగిన ఎస్‌ఎస్‌ఎల్‌సీ ప్రశ్నపత్రాల లీక్ ఘటనను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించారు.చివరగా యాంటీ పేపర్ లీక్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని చద్దా కోరారు. పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో మళ్లీ విశ్వాసం పెంపొందించేందుకు ఈ చట్టం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

# గోదావరి తీవ్రరూపం

- ఇసుక క్వారీల్లో చిక్కుకున్న 38 మంది
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వీరాపురం వద్ద ఘటన
- వరద నీరు ఒక్కసారిగా చేరడంతో ఇసుకపాయల్లో చిక్కుకున్న కార్మికులు, డ్రైవర్లు
- 30 మందికి పైగా లారీ డ్రైవర్లు, 8 మంది స్థానికులు సురక్షిత తరలింపునకు ప్రయత్నాలు
- పడవలతో సహాయక చర్యలు ప్రారంభించిన స్థానికులు
- భద్రాచలం వద్ద తొలి ప్రమాద హెచ్చరిక.. చర్ల-వెంకటపురం రాకపోకలు నిలిపివేత

**భద్రాద్రి కొత్తగూడెం (చర్ల), వెలుతురు, జూలై 31:**

గోదావరి నదిలో వరద ఉద్ధృతి పెరగడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వీరాపురం సమీపంలోని ఇసుక క్వారీల్లో 38 మంది చిక్కుకున్నారు. వరద నీరు వేగంగా ఇసుకపాయల్లోకి చేరడంతో 30 మందికి పైగా లారీ డ్రైవర్లు, ఎనిమిది మంది స్థానికులు బయటకు రాలేక అక్కడే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు, స్థానికులు వారిని సురక్షితంగా తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టారు.వరద నీరు పెరుగుతున్నట్లు గుర్తించిన కొందరు లారీ డ్రైవర్లు ముందుగానే తమ వాహనాలతో బయటకు వచ్చేయగా, మిగిలిన వారు నీటి మట్టం ఒక్కసారిగా పెరగడంతో ఇసుకపాయల్లోనే చిక్కుకుపోయారు. దీంతో స్థానికులు పడవల్లో అక్కడికి వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు.ఘటన సమాచారం అందుకున్న చర్ల సీఐ రాజవర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి వెంటనే వీరాపురం చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ, వరద ప్రభావం మరింత పెరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి గోదావరికి భారీగా వరదనీరు చేరుతుండటంతో చర్ల-ములుగు జిల్లా వెంకటపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుండటంతో అధికారులు ఇప్పటికే తొలి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం సూచించింది.





# 'టాక్సిక్'లో నదియా పాత్రను అందుకే ఎంచుకున్నా: కియారా

భిన్నమైన పాత్రల్లో నటించడం తనకిష్టమంటున్నారు బాలీవుడ్ బ్యూటీ కియారా అడ్వాణీ. ప్రస్తుతం ఈ భామ 'టాక్సిక్' చిత్రంలో నటిస్తున్నారు. యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో కియారా 'నదియా' అనే పాత్రను పోషిస్తున్నారు. అయితే, గతంలో ఈ సినిమాలోని 'తబాహీ' పాట, పోస్టర్‌తో పాటు కియారా పాత్రపై కొన్ని విమర్శలు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో దీనిపై పెద్ద చర్చ నడిచింది. ఈ విమర్శలను ఆమె కొట్టిపారేసినప్పటికీ.. అసలు ఆ పాత్రను ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చిందో కియారా తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ చెప్పిన కథ తనపై ప్రభావం చూపిందని తెలిపారు.

''కథ విన్నప్పుడు నా పాత్రను తీర్చిదిద్దిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. ఒక నటిగా నేను కోరుకునే అన్ని కోణాలు ఆ పాత్రలో ఉన్నాయి. ఒకే పాత్రలో బలం, బలహీనత, పిచ్చి, సున్నితత్వం ఇలా అన్ని భావాలను చూపించే అవకాశం దక్కింది. ఇలాంటి పాత్ర చేయడం ప్రతి నటికీ ఓ కల. నా కెరీర్‌లో ఇలాంటి క్లిష్టమైన పాత్రను పోషించగలననే ధైర్యం కలిగింది. అందుకే ఈ పాత్రని వెంటనే ఎంచుకున్నా. మహిళలను ఒకే తరహా పాత్రల్లో బంధించి చూపించడం నాకిష్టం ఉండదు.

ఈ సినిమాలో నాతో పాటు నయనతార, హుమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్ తదితరులు నటిస్తున్నారు. వీరందరితో కలిసి పనిచేయడం సరికొత్త అనుభూతినిచ్చింది. ప్రతి ఒక్కరూ తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇంతమంది అద్భుతమైన మహిళలు ఒకే సినిమాలో కనిపించడం ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది. ఈ సినిమా కోసం సెట్‌లో ప్రతి ఒక్కరూ తమ పరిమితులను దాటి కష్టపడ్డారు. సినిమాపై నాకు ఇష్టం కలగడానికి ఇలాంటి క్షణాలే కారణం'' అని ఆమె పేర్కొన్నారు.

యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ 'టాక్సిక్' చిత్రానికి యశ్, గీతూ మోహన్ దాస్ కలిసి కథను అందించారు. ఈ భారీ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ, మలయాళ తదితర భాషల్లో విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.




# సినిమా షూటింగ్‌లో రష్మికకు గాయాలు

సినీ నటి రష్మిక మందన్న గాయపడ్డారు. సినిమా షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. తుంటి భాగంలో బలమైన గాయమైనట్లు వైద్యులు గుర్తించారు. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో ఆమె నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'. కథానాయిక ప్రాధాన్యమున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న 'మైసా'కు సంబంధించి కీలక యాక్షన్ సన్నివేశాలతో పాటు, అండర్ వాటర్ సీక్వెన్స్‌ను ఇటీవల పూర్తి చేశారు. తాజాగా ఓ పాటను షూట్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు విజయ్ దేవరకొండతో కలిసి రష్మిక 'రణబాలి'లో నటిస్తున్నారు. రాహుల్ సాంకృత్యన్ దర్శకుడు. ఈ ఏడాది సెప్టెంబరు 11న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆగస్టు 6న నాని 'ది ప్యారడైజ్' టీజర్..

కథానాయకుడు నాని – దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రానున్న చిత్రం 'ది ప్యారడైజ్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఆగస్టు 6న విడుదల చేయనున్నట్లు శ్రీకాంత్ ఓదెల ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇందులో నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' మంచి టాక్‌ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. నానితో పాటు ఈ మూవీలో మోహన్‌బాబు, తనికెళ్ల భరణి, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయికగా మెరవనున్నారు. ఈ మూవీ సెప్టెంబరులో థియేటర్లలో విడుదల కానుంది.




# శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా రెడీ!




భారత క్రీడాభిమానులకు మరియు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ఊరట కలిగించే వార్త అందింది. శ్రీలంకతో త్వరలో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు భారత స్టార్ వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులోకి రానున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా గాయపడిన బుమ్రా, ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వహించిన ఫిట్‌నెస్ టెస్టును విజయవంతంగా పూర్తి చేసినట్లు సమాచారం.

బీసీసీఐ ఎంపిక చేసిన జట్టులో బుమ్రా పేరును ఫిట్‌నెస్‌కు లోబడి చేర్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అతను ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గడంతో గాల్ వేదికగా ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే తొలి టెస్టులో బరిలోకి దిగడం ఖాయమైంది. "బుమ్రా తన గాయం నుండి పూర్తిగా కోలుకున్నాడు. బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ టెస్టులను పూర్తి చేశాడు. జట్టు ప్రణాళికల్లో అతను అత్యంత కీలకమైన బౌలర్ కాబట్టి, రెండు టెస్టు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నాం" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు ఈ సిరీస్ అత్యంత కీలకంగా మారింది. రాబోయే 9 టెస్టుల్లో కనీసం 8 మ్యాచ్‌లు గెలవాల్సిన పరిస్థితిలో టీమిండియా ఉంది. ఆగస్టు 15న గాల్‌లో తొలి టెస్టు, ఆగస్టు 23న కొలంబో వేదికగా రెండో టెస్టు జరగనున్నాయి. కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ వంటి కీలక ఆటగాళ్లతో కూడిన భారత జట్టు బుమ్రా రాకతో మరింత బలోపేతం కానుంది.

# జూడోలో భారత్ సరికొత్త చరిత్ర..

## అస్మితా డే, హర్ష్ సింగ్‌లకు డబుల్ గోల్డ్

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత క్రీడాకారులు అద్భుత విజయాలతో రికార్డులు తిరగరాస్తున్నారు. జూడో క్రీడా విభాగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒకే రోజు రెండు పసిడి పతకాలను సాధించి క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత జూడో అథ్లెట్లు అస్మితా డే, హర్ష్ సింగ్‌లు తమ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శనతో ప్రత్యర్థులను చిత్తు చేసి స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. కామన్వెల్త్ గేమ్స్ జూడో చరిత్రలో భారత్‌కు ఇది అత్యుత్తమ మైలురాయిగా నిలిచిపోనుంది.

మహిళల విభాగంలో బరిలోకి దిగిన అస్మితా డే తొలి రౌండ్ నుండి అత్యంత వ్యూహాత్మకంగా ఆడుతూ ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించింది. ఫైనల్ పోరులో సైతం ఒత్తిడికి లోనుకాకుండా తన మెరుపు దాడితో ప్రత్యర్థిని మట్టికరిపించి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు పురుషుల విభాగంలో హర్ష్ సింగ్ తన అపారమైన శారీరక దార్ఢ్యం, టెక్నికల్ నైపుణ్యంతో ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా రింగ్‌లో చెలరేగిపోయాడు. ఫైనల్లో బలమైన ప్రత్యర్థిపై సాధించిన ఈ ఘనవిజయంతో భారత్ కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు.

ఒకే రోజు జూడోలో రెండు స్వర్ణ పతకాలు లభించడంతో కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టికలో భారత్ తన స్థానాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుంది. ఈ చారిత్రాత్మక విజయం పట్ల భారత క్రీడా సమాజం, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అస్మితా డే, హర్ష్ సింగ్‌ల అంకితభావం, కఠోర శ్రమ రాబోయే తరం జూడో క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ఈ డబుల్ గోల్డ్ ధమాకాతో గ్లాస్గో క్రీడల్లో భారత అథ్లెట్ల ఆత్మవిశ్వాసం రెట్టింపైంది.




కామన్వెల్త్ గేమ్స్ 2026

# గ్లాస్గో రింగ్‌లో భారత బాక్సర్ల పంచ్ పవర్: ఐదు పతకాలు ఖాయం



కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సింగ్ దళం సరికొత్త రికార్డులతో రింగ్‌ను ఏలుతోంది. జూలై 31, శుక్రవారం జరిగిన సెమీఫైనల్ పోరులో భారత బాక్సర్లు 5–0తో పూర్తి క్లీన్ స్వీప్ సాధించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. బరిలోకి దిగిన ఐదుగురు భారత బాక్సర్లు — అరుంధతి చౌదరి, జైస్మీన్ లంబోరియా, ప్రీతి పవార్, అంకుష్ పంఘాల్, జదుమణి సింగ్ — తమ ప్రత్యర్థులను తుత్తునియలు చేస్తూ గోల్డ్ మెడల్ బౌట్లకు (ఫైనల్స్‌కు) అర్హత సాధించారు. దీంతో భారతదేశానికి మరో ఐదు పసిడి లేదా వెండి పతకాలు ఖాయమయ్యాయి.

మహిళల 54 కేజీల సెమీఫైనల్‌లో ప్రీతి పవార్ జాంబియాకు చెందిన క్యాథరిన్ మ్వాపేపై 5–0 ఏకగ్రీవ తీర్పుతో తిరుగులేని విజయం సాధించి శుభారంభం అందించింది. ఆ తర్వాత పురుషుల 80 కేజీల కేటగిరీలో అంకుష్ పంఘాల్ కెనడా బాక్సర్ జోషువా ఒఫోరిని తన పంచ్‌లతో ఆధిపత్యం చెలాయించి ఫైనల్ చేరుకున్నాడు. ఇదే క్రమంలో అరుంధతి చౌదరి, జైస్మీన్ లంబోరియా, జదుమణి సింగ్‌లు కూడా తమ ప్రత్యర్థులపై వ్యూహాత్మక దాడులతో విరుచుకుపడి ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఫైనల్ బెర్త్‌లను కైవసం చేసుకున్నారు. పోటీలు కీలక దశకు చేరుకున్న వేళ, భారత బాక్సర్లు చూపించిన ఈ కంబైన్డ్ పవర్ అండ్ డోమినెన్స్ క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదుగురు బాక్సర్లు ఒకే రోజు సెమీస్‌లో ఘనవిజయం సాధించడం భారత బాక్సింగ్ చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. శనివారం జరగనున్న ఫైనల్ పోరులో ఈ ఐదుగురు యోధులు పసిడి పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగనుండటంతో దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మలైటిక్స్™

## శస్త్రచికిత్స లేకుండా రొమ్ము క్యాన్సర్ ప్రారంభ దశ గుర్తింపు కోసం

ఆధునిక AI ఆధారిత స్క్రీనింగ్

**95% సున్నితత్వం (SENSITIVITY)**
ప్రారంభ దశలోనే అసాధారణ మార్పులను గుర్తించే అత్యాధునిక AI సాంకేతికత.

### ధర్మలైటిక్స్ ప్రత్యేకత – 4 "లేదు" స్క్రీనింగ్ విధానం

- **స్పర్శ అవసరం లేదు** — శారీరక స్పర్శ లేకుండా పరీక్ష
- **నొప్పి లేదు** — సౌకర్యవంతమైన, బాధలేని అనుభవం
- **రేడియేషన్ లేదు** — తరచుగా పరీక్ష చేయించుకోవడానికి సురక్షితం
- **పూర్తి గోప్యత** — రోగి వ్యక్తిగత గోప్యతకు పూర్తి రక్షణ

### ఈ సేవ ఎవరికి?

- **విద్యాసంస్థలు** — విద్యార్థినులు, ఆధ్యాపకులు మరియు మహిళా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం.
- **ఆసుపత్రులు & నర్సింగ్ హోమ్స్** — రోగులకు అత్యాధునిక, నాన్-ఇన్వేసివ్ రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందించండి.
- **స్వచ్ఛంద సంస్థలు (NGOs) & మహిళా సంఘాలు** — మహిళల్లో అవగాహన పెంపొందించి, ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలను కాపాడండి.
- **ప్రతి మహిళకు** — మీ ఆరోగ్యాన్ని కాపాడకోండి. ముందస్తు గుర్తింపే మీకు, మీ కుటుంబానికి భరోసా.

### ధర్మలైటిక్స్ ఎందుకు?

- ✔ శస్త్రచికిత్స అవసరం లేదు (Non-Invasive)
- ✔ నొప్పిలేని పరీక్ష
- ✔ రేడియేషన్ రహితం
- ✔ కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత ఖచ్చితమైన విశ్లేషణ
- ✔ కేవలం 15 నిమిషాల్లో ఫలితాలు

### సులభమైన పరీక్ష విధానం

5 థర్మల్ చిత్రాలు తీస్తారు → క్లౌడ్ ఆధారిత AI విశ్లేషణ → కేవలం 15 నిమిషాల్లో రిపోర్ట్

### ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత

- ✔ 4,00,000 కంటే ఎక్కువ మహిళలకు విజయవంతమైన స్క్రీనింగ్
- ✔ 22 దేశాలలో 250కు పైగా కేంద్రాలల్లో వినియోగం
- ✔ సులభమైన Red / Yellow / Green Risk Score నివేదిక

**మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి...**
**మీ కుటుంబాన్ని రక్షించుకోండి...**
**ముందస్తు గుర్తింపే ప్రాణాలను కాపాడుతుంది.**

ప్రత్యక్ష డెమోలు మరియు లైవ్ మెడికల్ స్క్రీనింగ్ కోసం

సంప్రదించండి
అశ్విన్ నుల్లారి నాయుడు
**98491 94366**

నామమాత్రపు రుసుముతో డెమోలు మరియు ప్రత్యక్ష మెడికల్ స్క్రీనింగ్ అందుబాటులో ఉన్నాయి.



## కె. ఎ. కుమార్

వ్యవస్థాపకులు & ప్రధాన కన్సల్టెంట్

+91 98491 94366
s9consulting@gmail.com
www.s9consulting.in
SAI NILAYAM, 10-14-84, Plot no 84
Bharatanagar, Opp: Requelford International School Arch,
Rampally (V), Keesara (M), Medchal-Malkajgiri Dist
Telangana - 501 301, India

S9 CONSULTING
సత్యం • సేవ

### మా సేవలు

కన్సల్టింగ్

- సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ
- కెరీర్ కౌన్సెలింగ్
- గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు
- సేల్స్ & మార్కెటింగ్ శిక్షణ
- బీమా సేవలు
- ఈ-లిటరసీ & ఈ-గవర్నెన్స్
- స్వచ్ఛంద సంస్థల (NGO) సేవలు
- విద్యార్థుల ప్రాజెక్టు నిర్వహణ
- బ్యాంకింగ్ & ఆర్థిక అవగాహన కార్యక్రమాలు
- సామాజిక సేవా కార్యక్రమాలు

**సత్యం** — నిజాయతీ మరియు పారదర్శకతతో పని.
**సేవ** — అంకితభావంతో సమాజానికి సేవ.
**ప్రభావం** — సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com